

# దల్లేవాల్‌కు
# వైద్య సాయం

**మరింత గడువు కోరిన పంజాబ్ ప్రభుత్వం**
**జనవరి 2కు విచారణ వాయిదా వేసిన సుప్రీం**

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్31 : రైతుల డిమాండ్ల సాధనకై రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ గత 36 రోజులుగా అమరణ నిరహార దీక్ష కొనసాగిస్తున్నారు. దీంతో ఆయన ఆరోగ్యం రోజు రోజుకు క్షీణిస్తుండటం తో తగిన వైద్య సహాయం అందించాలని డిసెంబర్ 20న సుప్రీంకోర్టు పంజాబ్ సర్కార్ కి ఆదేశాలు జారీ చేసింది. దల్లేవాల్‌కు వైద్య సహాయం అందించడానికి తమకు మరింత సమయం కావాలని ప్రభుత్వం కోరడంతో.. దానికి ఒప్పుకున్న న్యాయస్థానం తదుపరి విచారణను జనవరి 2వ తేదీకి వాయిదా వేసింది. అయితే, పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్లతో నవంబర్ 26 నుంచి జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ పంజాబ్- హర్యానా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం దగ్గర దీక్ష చేపట్టారు.

2వ పేజీలో...

- రైతు భరోసా, పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులపై చర్చ
- యాదగిరిగుట్ట బోర్డు నియామకంపైనా చర్చకు అవకాశం
- సిఎం రేవంత్ అధ్యక్షతన సచివాలయంలో భేటీ



# 4న తెలంగాణ కేబినేట్
# భేటీ

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31: తెలంగాణరాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జనవరి 4న సాయంత్రం 4గంటలకు సచివాలయంలో జరగనుంది. రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులు, టూరిజం పాలసీపై చర్చించే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. కొత్త రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి, దరఖాస్తుల స్వీకరణపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

2వ పేజీలో...



# సమిష్టి కృషితో
# వికసిత భారత్

**కొత్త సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా మోడీ**

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధిఇ డిసెంబర్31 : నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టబోతున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల ను ఉద్దేశిస్తూ.. పోస్టు పెట్టారు. ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలను గురించి వివరిస్తూ ఓ వీడియోను షేర్ చేశారు. 'సమష్టిగా ప్రయాత్నించి.. 2024లో అనేక విజయాలు అందు కున్నాం. 2025లో మరింత కష్టపడి పనిచేసి వికసిత్ భారత్ కలను సాకారం చేసు కుందాం' అని మోదీ పేర్కొన్నారు. దీనితో పాటు ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలకు సంబంధించిన వీడియోను ఆయన పంచుకున్నారు. ఈ వీడియో ఒక ఏడాది కాలంలో సాధించిన పురోగతి, ఐక్యత, వికసిత్ భారత్ వైపు వేసిన అడుగులను గుర్తుచేస్తుందన్నారు.



2వ పేజీలో...

పులుల సంచారంతో
గ్రామీణ ప్రాంతంలో

# భయాందోళనలు

**ఉమ్మడి ఆదిలాబాద్‌ను వణికిస్తున్న పులులు**

నిర్మల్, యదార్థవాది ప్రతి నిధి, డిసెంబర్ 31: నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలో చిరుతపులి సంచారం కలకలం సృష్టించింది. మంగళవారం తెల్లవారు జామున మండలంలోని కాల్వ లక్ష్మీనర సింహ స్వామి ఆలయం సమీపంలో నిర్మల్-భైంసా జాతీయ రహదారిపై వాహనదారులకు చిరుతపులి కనిపించింది.



2వ పేజీలో...

ఫార్ములా-ఈ రేసు కేసులో

# ముగిసిన
# విచారణ

- తీర్పు ఇచ్చే వరకు కెటిఆర్‌ను అరెస్ట్ చేయొద్దు
- మధ్యంతర ఉత్తర్వులను పొడిగించిన హైకోర్టు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31: ఫార్ములా-ఈ రేసు వ్యవహారంపై ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ ముగిసింది. తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని ఆదేశిస్తూ.. మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై గత విచారణ సందర్భంగా .. ఈనెల 30 వరకు అరెస్టు చేయొద్దని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. కేటీఆర్‌పై ఏసీబీ నమోదు చేసిన కేసులో దర్యాప్తు కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. పది రోజుల్లో కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను ధర్మాసనం ఈనెల 27కి వాయిదా వేసింది. ఆ తర్వాత విచారణ 31కి వాయిదా పడింది. తాజాగా ఇరు వైపులా వాదనలు ముగియగా.. కేటీఆర్ పిటిషన్‌పై తీర్పును రిజర్వు చేసింది. తీర్పు ఇచ్చే వరకు అరెస్టు చేయొద్దని మధ్యంతర ఉత్తర్వులు పొడిగించింది. ఏసీబీ తరపున అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఫార్ములా - ఈ రేసు వ్యవహారంలో ఒప్పందం జరగకముందే చెల్లింపులు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46 కోట్లు చెల్లించినట్లు చెప్పారు.



మాజీ మంత్రి పేర్నినానికి

# హైకోర్టులో స్వల్ప ఊరట

**జనవరి6 వరకు చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశం**

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31: మాజీ మంత్రి పేర్నినానికి ఏపీ హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. రేషన్ బియ్యం మాయం కేసులో మాజీ మంత్రి వేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై హైకోర్ట్‌లో మంగళవారం విచారణ జరిగింది. జనవరి6 వరకు ఎటువంటి తొందర పాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణను న్యాయస్థానం సోమవారానికి వాయిదా వేసింది. రేషన్ బియ్యం మాఫీ కేసులో పేర్నినానిని పోలీసులు 6 వ నిందితుడిగా చేర్చారు. కాగా.. మచిలీపట్నం రేషన్ బియ్యం మాయం కేసులో పేర్నినానిపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో పేర్నినానిని ఏ 6గా చేర్చుతూ కృష్ణా జిల్లా బందరు తాలుక పోలీస్ స్టేషన్‌లో కేస్సు ÷ల్ అయ్యింది. దీంతో ఏక్షణమైనా మాజీ మంత్రి అరెస్ట్ ఖాయం అనే వార్తలు వచ్చాయి. దీంతో పేర్నినాని పరారీలో ఉన్నట్లు తెలిసింది. అయితే అనూహ్యంగా పేర్నినాని హైకోర్టును ఆశ్రయించారు. తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఈరోజు ఉదయం హైకోర్టులో పేర్నినాని లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు.



2వ పేజీలో...

భగీరథమ్మ చెరువులో ఆక్రమణల

# కూల్చివేత

**ఫిర్యాదు అందిన వెంటనే రంగంలోకి దిగిన హైడ్రా**



2వ పేజీలో...

ప్రజా పాలనలో అంతా మంచే

# చేస్తున్నాం

- నల్లగొండ ప్రాజెక్టుపై మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి సమీక్ష
- ఎస్ఎల్‌బిసి ప్రాజెక్ట్‌తో 4 లక్షల ఎకరాలకు నీరు
- దశాబ్దాల కలను నెరవేర్చడంలో అశ్రద్ధ వద్దు
- అధికారులకు సూచించిన మంత్రి కోమటిరెడ్డి

హైద్రాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31: దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలియజేసే అంశానికి పరిమితమై ఒక రోజు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలను నిర్వహించినా కేసీఆర్ గైర్హాజరు కావడం రాజకీయ చర్చకు దారి తీసింది. విమర్శలు, ప్రతివిమర్శలకు తావు లేని తీరులో జరిగిన ఈ సమావేశాలకు ఆయన డుమ్మా కొట్టడం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలలోనే హాట్ టాపిక్ అయింది. మన్మోహన్ సింగ్ కేబినెట్‌లో కేంద్ర మంత్రిగా పనిచేయడంతో పాటు ఆయన హయాంలోనే తెలంగాణ ఏర్పడినా ఇప్పుడు సంతాప తీర్మానంపై జరిగే చర్చలో ఆయన పాలుపంచుకోకపోవడంతో కేసీఆర్ చిత్తశుద్ధి ఇదేనా అనే ప్రశ్నలూ ఉత్పన్నమయ్యాయి.



2వ పేజీలో...

# కేసీఆర్ ఇక
# దూరమేనా

ఇచ్చిందంటూ హరీశ్ రావు కామెంట్ చేయడం, వీటన్నింటితో కేసీఆర్ ఈ సభకు హాజరయ్యే ఉద్దేశం లేదనే అంశాన్ని పరోక్షంగా చెప్పినట్లయిందనే మాటలు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నుంచే వినిపిస్తున్నాయి. సభకు హాజరై ఉండి ఉంటే బాగుండేదని, అలా హాజరు కాకపోవడం ద్వారా విమర్శలకు తావు ఇచ్చినట్లయిందని, రాజకీయంగా బీఆర్ఎస్‌కు నష్టం జరుగుతుందని ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేల మధ్యే జరుగుతున్నాయి. మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానంపై చర్చలో భాగంగా కేసీఆర్ గురించి హరీశ్ రావు మాట్లాడుతూ ఉన్న సందర్భంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జోక్యం చేసుకుని నిర్దిష్ట అంశానికే పరిమితం కావాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. దీంతో స్పీకర్ వివరణ ఇస్తూ సంతాప తీర్మానంపై జరిగే చర్చలో పాల్గొనాల్సిందిగా స్వయంగా తానే కేసీఆర్‌కు ఫోన్ చేసి రిక్వెస్ట్ చేశానని అని సభకు తెలియజేశారు హరీశ్ రావు స్పందించి "ఆ విషయంలో మేం కూడా చాలా మాట్లాడాల్సి సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాట్లాడిన మాటల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కేసీఆర్ పాత్ర గురించి ఎక్కువగా ప్రస్తావించడాన్ని ఇతర పార్టీల సభ్యులూ గమనించారు. రాష్ట్ర ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ నాన్చివేత ధోరణి అవలంబించిందని, ఆలస్యం అవుతుండడంతో కేసీఆర్ ఒత్తిడి చేశారని, రాజీనామాలు కూడా చేయాల్సి వచ్చిందని, లాంటి మాటలతో బీఆర్ఎస్ ఈ సమావేశాలను రాజకీయంగా వాడుకునే ప్రయత్నం చేసిందనే అభిప్రాయమూ కొద్దిమంది ఎమ్మెల్యేలలో వ్యక్తమైంది. మన్మోహన్ సింగ్ కేబినెట్‌లోమంత్రిగా పనిచేసిన కేసీఆర్ ఢిల్లీలో జరిగిన అంత్యక్రియలకు వెళ్ళకపోగా కనీసం అసెంబ్లీలోనైనా చర్చలో పాల్గొనకపోవడం వివాదాస్పదమైంది. మన్మోహన్ సింగ్‌తో కేసీఆర్‌కు ఉన్న అనుబంధం, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన యూపీఏ పట్ల ఆయనకు ఉన్న కృతజ్ఞత. చిత్తశుద్ధి ఇదేనా అనే మాటలూ గులాబీ ఎమ్మెల్యేల నుంచి వ్యక్తమయ్యాయి. ఇప్పుడు సభకు గైర్హాజరు కావడం చెప్పకనే చెప్పారా? హఠాత్తుగా ఈ టాపిక్‌ను ఎందుకు ప్రస్తావించాల్సి వచ్చింది? సంతాపం తెలియజేయడానికి గౌరవానికి ఉన్న సంబంధమేంటి? తెలంగాణ వచ్చిన మన్మోహన్ సింగ్ హయాంలోనే అని చెప్తూనే సంతాప తీర్మానంపై చర్చలో ఎందుకు పాల్గొనలేదు? సీనియర్ సభ్యుడు, మాజీ సీఎం మాత్రమే కాకుండా ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగానూ ఉండి గైర్హాజరు కావడంలోని ఆంతర్యమేంటి?.. ఇలాంటివన్నీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే చర్చించుకుంటున్నారు.హాజరవుతానంటూ కొద్దిమంది సీనియర్ ఎమ్మెల్యేలకు పరోక్షంగా కేసీఆర్ సంకేతం ఇవ్వడంతో కచ్చితంగా వస్తారనే అభిప్రాయంతో ఉన్నారు. హాజరుకాకపోతే పార్టీకి నష్టం కలుగుతుందని, విమర్శలకు ఆస్కారం ఇచ్చినట్లవుతుందని, రాకపోవడం తప్పవుతుందని లాంటి మాటలూ వినిపించాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మధ్య జరిగిన అంతర్గత చర్చలు వారికి కేసీఆర్ వ్యవహారశైలిపై ఉన్న అసంతృప్తికి నిదర్శనంగా మారాయి.



**హైడ్రాబాద్, యదార్థవాది ప్రతి నిధి, డిసెంబర్ 31:** హైదరాబాద్ ఖాజాగూడ భగీరథమ్మ చెరువులోని అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. బఫర్ జోన్ లో నిర్మించిన అక్రమ నిర్మాణాలను కుల్చివేస్తున్నారు ఖాజాగూడా భగీరథమ్మ చెరువు ఆక్రమమణలపై స్థానికుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ఇటీవలే భగీరథమ్మ చెరువులోని ఆక్రమణలను పరిశీలించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. ఈ క్రమంలో డిసెంబర్ 31న బఫర్ జోన్ లో ఏర్పాటు చేసిన షెడ్ లు,ఆక్రమణలను కూల్చివేసింది.నాలుగు ఎకరాల్లో ఆక్రమంగా వేసిన ఫెన్సింగ్‌ను హైడ్రా సిబ్బంది తొలగించారు. 20కి పైగా దుకాణాలను తొలగించారు. నోటీసులు ఇచ్చిన 24 గంటల్లోనే దుకాణాలను ఎలా ఖాళీ చేయాలంటూ వ్యాపారుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో భారీ పోలీసు బందోబస్తు మధ్య ఆక్రమణలను తొలగిస్తోంది.

# 4న తెలంగాణ కేబినేట్ భేటీ

**మొదటిపేజీ తరువాయి...**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్దిదారులకు సబ్సిడీ రేట్లతో ఇసుక, సిమెంట్, స్టీల్ సరఫరా చేయాలన్న ప్రతిపాదనపై కేబినెట్ చర్చించనున్నట్లు సమాచారం. విద్యుత్ కమిషన్, బీసీ డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికలపై చర్చించే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట దేవాలయానికి తితిదే తరహాలో ప్రత్యేక బోర్డు ఏర్పాటుపై మంత్రిమండలి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట ఆలయానికి 20 మందితో పాలక మండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. నూతన టూరిజం పాలసీపై కేబినెట్ ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. కొత్త టూరిజం పాలసీపై ఇటీవల అసెంబ్లీలోనూ చర్చించారు. కొత్త ఏడాది కానుకగా తెలంగాణ ప్రభుత్వం పలు హామీల అమలుకు సంబంధించి నిర్ణయం తీసుకోనుంది. అందులో భాగంగా జనవరి 4న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. సెక్రటేరియట్ లో సాయంత్రం 4 గంటలకు ఈ కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. కేబినెట్ సమావేశంలో కొత్త రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, బీసీ రిజర్వేషన్ లపై డెడికేటెడ్ కమిషన్ నివేదిక, ఎస్సీ వర్గీకరణ, భూమిలేని నిరుపేదలకు రూ.12 వేల సాయం మొదలైన అంశాలపై చర్చించనున్నారు. ఇప్పటికే రైతు భరోసా, భూభారతి, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అసెంబ్లీలో చర్చించిన విషయం తెలిసిందే. సంక్రాతి కానుకగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. అందులో భాగంగా ఇటీవల ఉపముఖ్యంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన సబ్ కేబినెట్ భేటీ జరిగింది. కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, భూభారతి, నిరుపేదలకు 12 వేల ఆర్థిక సాయం తదితర అంశాలపై ఉపసంఘం సమావేశంలో చర్చించారు. మంత్రి వర్గ ఉపసంఘంలో చర్చించిన అంశాలను కేబినెట్ కు సిఫారసు చేశారు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. సబ్ కేబినెట్ లో చర్చించిన అంశాలను అభిప్రా యాలను జనవరి 4న జరగబోయే కేబినెట్ పరిగణనలోకి తీసుకోనుంది. ఉపసంఘం సిఫారసుల ఆదారంగా చర్చించి ఈ అంశాలపై నిర్ణయం తీసుకోనున్నారు. కొత్త సంవత్సరం, సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రజలకు శుభవార్త చెప్పేందుకు మరికొన్ని పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ మొదలుపెట్టింది. జనవరి నాలుగున రాష్ట్ర ప్రజలకు దీనిపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన జారీ చేయనుంది .

# ఫార్ములా-ఈ రేసు కేసులో ముగిసిన విచారణ

**మొదటిపేజీ తరువాయి...**

ఈ - కార్ల రేసింగ్ సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేశారన్నారు. దర్యాప్తు ఏ దశలో ఉందని ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కేసు విచారణ ప్రాథమిక దశలోనే ఉందని.. అన్ని ఆధారాలు బయటపడతాయని ఏజీ తెలిపారు. ఇప్పటికే ఫిర్యాదుదారు దానకిశోర్ వాంగ్మూలం సేకరించినట్లు కోర్టుకు తెలిపారు. నిందితులు అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఏమైనా పిటిషన్లు దాఖలు చేశారా అని న్యాయస్థానం అడిగింది. ఇప్పటివరకు నిందితులు ఎలాంటి పిటిషన్లు దాఖలు చేయలేదని, ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదని ఏజీ తెలిపారు. గవర్నర్ అనుమతి తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ధర్మాసనానికి ఏజీ తెలిపారు. దానకిశోర్ తరఫున సీనియర్ న్యాయవాది సీపీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పురపాలక శాఖ మంత్రి పర్యవేక్షణలోనే ఆ శాఖ అధికారులు విధులు నిర్వహిస్తారన్నారు. రేసింగ్‌కు సంబంధించిన చెల్లింపుల దస్త్రాన్ని అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆమోదించారని కోర్టుకు తెలిపారు. రేసింగ్ వ్యవహారంలో అన్ని రకాల నిబంధనలను ఉల్లంఘించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

# పులల సంచారంతో గ్రామీణ ప్రాంతంలో భయాందోళనలు

**మొదటిపేజీ తరువాయి...**

దీంతో తమ సెల్‌ఫోన్లలో చిరుతను బంధించారు. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్నాయి. కాగా, చిరుత సంచారంతో సమీపంలోని గ్రామస్థులు భయాందోళనలకు గురవుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్‌ను వణికిస్తున్న పులులు: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను పులులు వణికిస్తున్నాయి. కుమ్రంభీం ఆసిఫాబాద్-మంచిర్యాల జిల్లాల సరిహద్దుల్లో గతంలో ఉన్న రెండు పులులు కాస్తా.. 11కు పెరగడంతో ఇదిగో పులి.. అదిగో టైగర్ అన్న హెచ్చరికలతో స్థానికులు జంకుతున్నారు. పులుల భయంతో రోజువారీ పనులకు వెళ్లేందుకు అటవీ సమీప గ్రామాల ప్రజలు భయపడుతున్నారు. తాజాగా ఎర్రగుంట గ్రామశివారులో అటవీ అధికారులు పులి కదలికలను గుర్తించారు. మంచిర్యాల జిల్లా ముల్కల్లబీట్ పరిధిలోనూ మరో ఆడపులి సంచారాన్ని కనిపెట్టారు. ఇక్కడే మరో ఆడపులి ట్రాప్‌కెమెరాకు చిక్కింది. ఇదే ఏరియాలో మరో మగపులి సంచరిస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారు. మందమర్రి, అందుగులపేట, తాండూరు మండలం నీలాయిపల్లి సమీపంలో పులి సంచారం కలకలం రేపుతోంది. బొంబాయిగూడ గ్రామ శివారులోని ఉచ్చమల్లవాగుతోపాటు సమీప పంటచేలల్లో మేకలకాపరులు పులి పాదముద్రలను చూసినట్టు తెలిపారు. పులల సంచారంతో అలర్ట్ అయిన అటవీశాఖ అధికారులు గ్రామాల్లో చాటింపు వేయిస్తూ అప్రమత్తం చేస్తున్నారు. జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

# ప్రజా పాలనలో అంతా మంచే చేస్తున్నాం



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31:** తెలంగాణకు 2024లో చాలా మంచి జరిగిందని.. ప్రజాపాలనలో ప్రజలకు మంచి చేశామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో చిత్తశుద్ధితో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖలో పూర్తి పారదర్శకత విధానాలు అమలు చేస్తున్నామన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు ఇచ్చేలా ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు వివరించారు. నల్గొండ లోకసభ స్థానం పరిధిలోని నీటిపారుల ప్రాజెక్టులపై జలసౌధలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఉత్తమ్ సమీక్షించారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఇంజినీర్లు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఎస్ఎల్‌బిసి ప్రాజెక్ట్ 4 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే ప్రాజెక్ట్ అని, ఎస్ఎల్‌బిసి, బ్రాహ్మణవెళ్ళాంల నాకు ప్రథమ ప్రాధాన్యమని మంత్రి కోమటిరెడ్డి

**మొదటిపేజీ తరువాయి...**

వెంకట్ రెడ్డి అన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే కాంట్రాక్టర్లు పనిచేయరని, కాంట్రాక్టర్ పని చేయకపోతే మంత్రిరికి చెప్పాలన్నారు. నల్గొండ ప్రజల దశబ్దాల కల ఎస్ఎల్‌బిసి అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..దయచేసి అధికారులు కంటితుడుపు పనులు చేసే ప్రయత్నం చేయకండని ఆయన సూచించారు. సీరియస్ గా పని చేస్తే అనుకున్న సమయానికి ప్రాజెక్ట్ పూర్తి చేయొచ్చన్నారు. ఎస్ఎల్‌బిసి ఒక వరల్డ్ వండర్.. అది పూర్తయితే.. ప్రపంచమంతా వచ్చి చూస్తుందని, చాలా భాద్యతతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. మా బ్రదర్ 26 బోర్లు వేసినా నీళ్లు రాలేక పంట వదిలేశారు.. నల్గొండ అంత విపత్కర పరిస్థితిలో ఉందని, ముఖ్యమంత్రి , ఇరిగేషన్ మంత్రి , డిప్యూటీ సీఎం అందరూ సపోర్ట్ చేస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. అమెరికా ఇంజనీర్లతో కలిసి పనుల్ని వేగవంతం చేయండని, ప్రాజెక్ట్ కోసం ఏం కావాలన్నా చేసే మంత్రిగా నేనున్నానన్నారు. చిన్న చిన్న సమస్యలతో పనులు ఆపడంపై సీరియస్ అయిన మంత్రి కోమటిరెడ్డి.. ఎంత ఆలస్యం అయితే అంత ఖర్చులు పెరుగుతాయన్నారు. అమెరికన్ ఇంజినీర్లు ఆనాడు మిషన్ అమర్చిన రోజు 3 మూడు రోజులు ప్రాజెక్ట్ దగ్గరే ఉన్నానని, అదిపూర్తి అయితే, ఫర్ షోర్ నుంచి. నీళ్లు తీసోవచ్చన్నారు. ఈ ప్రాజెక్టుల విషయంలో నిధుల కొరత రాకుండా చూస్తున్నానని మంత్రి కోమటిరెడ్డి అన్నారు.

# మణిపూర్ అల్లకల్లోలంపై సిఎం విచారణ

## బహిరంగంగా క్షమాపణలు కోరిన బీరేన్ సింగ్

**ఇంఫాల్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్31 :** ఈ ఏడాది అంతా ఎంతో కష్టంగా గడిచిపోయింది. చాలామంది తమ కుటుంబాలను కోల్పోయారు. మరికొందరు వారి ఇళ్లను వదిలి వెళ్లాల్సి వచ్చింది. 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ పరిస్థితిపై చింతిస్తున్నాను అని మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్. బీరేన్ సింగ్ ప్రజలను క్షమాపణలు కోరారు. గత మే నుంచి నేటి వరకు రాష్ట్రంలోని పరిణామాల విషయంలో ప్రజలను క్షమాపణలు కోరుతున్నా' అని సీఎం మీడియా ఎదుట పేర్కొన్నారు. జాతుల మధ్య వైరంతో మణిపుర్‌లో అల్లకల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలోని ఉద్రిక్త పరిస్థితులపై ముఖ్యమంత్రి ఎన్. బీరేన్ సింగ్ మరోసారి స్పందించారు. ఈ ఏడాదంతా దురదృష్టకరంగా గడిచిందని.. అందుకు రాష్ట్ర ప్రజలను క్షమాపణలు కోరారు. 'రాష్ట్రంలో 12 వేలకు పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. 625 మంది నిందితులు అరెస్టయ్యారు. 5,600 ఆయుధాలు, 35 వేల మందుగుండు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గత మూడు, నాలుగు నెలలుగా రాష్ట్రంలో శాంతి నెలకొనడాన్ని చూస్తూనే ఉన్నాం. మణిపుర్ క్షేమం కోసం తగిన భద్రతా సిబ్బందిని కేంద్ర ప్రభుత్వం పంపింది. అంతేకాకుండా.. నిర్వాసితుల కోసం నిధులను సమకూర్చింది. త్వరలో గృహ నిర్మాణాలు చేపడతాం. వచ్చే ఏడాది నుంచి శాంతి స్థాపన జరుగుతుందని ఆశిస్తున్నా' అని విశ్వాసం వ్యక్తం చేశారు. 'రాష్ట్రంలోని అన్ని కమ్యూనిటీ ప్రజలకు ఒక్క విషయాన్ని చెప్పాలనుకుంటున్నా. ఇప్పటివరకు మణిపుర్‌లో జరిగిన తప్పిదాలను క్షమించి, చేదు జ్ఞాపకాలను మర్చిపోదాం. రాష్ట్ర అభివృద్ధి కోసం కొత్తగా మన జీవితాలను ప్రారంభిద్దాం. అన్ని జాతుల వారు కలిసికట్టుగా జీవించాలని విజ్ఞప్తి చేస్తున్నా' అని సీఎం పేర్కొ?న్నారు. కాగా.. గతేడాది మే నెలలో మణిపుర్‌లోని కుకీ, మైతేయి తెగల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఇందులో ఇప్పటి వరకు 225 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో చాలా మంది ఇప్పటికీ సహాయ కేంద్రాలలో తలదాచుకుంటున్నారు. ఈ క్రమంలోనే స్పందించిన బీరేన్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

# దల్లేవాల్‌కు వైద్య సాయం

**మొదటిపేజీ తరువాయి...**

దీంతో ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో తక్షణమే వైద్య సహాయం అందించాలని అత్యున్నత న్యాయస్థానం అక్కడి ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చింది. కానీ, దల్లేవాల్‌కు వైద్యం అందించడానికి వెళ్తే రైతు సంఘాలు అడ్డుకుంటున్నాయి.. కనీసం ఐవీ ఫ్లూయిడ్స్‌నైనా ఇవ్వడానికి అవకాశం రావడం లేదని సుప్రీంకోర్టు ముందు పంజాబ్ ప్రభుత్వం నిస్సహాయత వ్యక్తం చేసింది. కాగా, బలవంతంగా తరలిస్తే ఇరువైపులా ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని సుప్రీంకోర్టులో పంజాబ్ సర్కార్ తేల్చి చెప్పింది. దీనికోసం మరింత సమయం ఇవ్వాలని న్యాయస్థానాన్ని అడగటంతో.. ప్రభుత్వం విన్నపం మేరకు కోర్టు మరో మూడు రోజుల గడువు ఇచ్చిందని పంజాబ్ ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ గుర్మీందర్ సింగ్ వెల్లడించారు. నిరసన తెలియజేస్తున్న రైతులతో అధికారులు చర్చలు కొనసాగిస్తున్నారు.. దల్లేవాల్‌ను సమీపంలోని తాత్కాలిక ఆసుపత్రికి తీసుకెళ్లడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.

### మన్మోహన్ భార్య గురుశరణ్ కౌర్‌కు భద్రత కొనసాగింపు
### కేంద్రం కీలక ప్రకటన విడుదల

**న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్31 :** ఇటీవల మృతి చెందిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ భార్యకు జడ్ ప్లస్ భద్రత కొనసాగించడంపై కేంద్ర ప్రభుత్వం మంగళవారం కీలక నిర్ణయం తీసుకుంది. మన్మోహన్ సింగ్ భార్య గురుశరణ్ కౌర్‌కు జడ్ ప్లస్ భద్రతను ఇకపై కొనసాగించాలని నిర్ణయించినట్లు కేంద్ర ప్రభుత్వం మంగళవారం స్పష్టం చేసింది. గురుశరణ్ కౌర్ విషయంలో జెడ్ ప్లస్ కేటగిరీ కింద సీఆర్‌పీఎఫ్ రక్షణ కొనసాగిస్తుందని వెల్లడించింది. అయితే ఆమె ప్రాణాలకు ముప్పునకు సంబంధించిన అంశంపై సమీక్ష తర్వాత నిర్వహిస్తామని తెలిపింది. ఈ రక్షణలో ఉన్నవారందరికీ భద్రత కొనసాగుతుందని వెల్లడించింది. సాధారణ పక్రియలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్.. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో డిసెంబరు 26వ తేదీన ఢిల్లీలోని ఎయిమ్స్‌లో తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. 1990వ దశకంలో ప్రధాని పీవీ నరసింహరావు కేబినెట్‌లో ఆర్థిక మంత్రిగా ఆయన పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దీంతో దేశంలో ఆర్థిక సరళీకరణ శకానికి ఆయన నాంది పలికారు. ఆయన అంత్యక్రియలు శనివారం రాజ్‌ఘాట్ సమీపంలోని నిగంబోధ్ ఘాట్‌లో ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించింది. ఇక మన్మోహన్ సింగ్ స్మారకంపై అటు అధికార బీజేపీ, ఇటు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీల మధ్య విమర్శ, ప్రతి విమర్శలు చోటు చేసుకున్నాయి.

# అమరావతిలో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణం

**అమరావతి, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31:** రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరుకు సమీపంలో నిర్మించనున్న క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి ఎన్ ఆర్ ఐ డాక్టర్ సూరపనేని వంశీకృష్ణ, డాక్టర్ ప్రతిభ దంపతులు రూ. కోటి విరాళం ఇచ్చారు. పల్నాడు జిల్లా అమరావతి మండలం, అత్తలూరు గ్రామానికి చెందిన ఈ దంపతులు సోమవారం సచివాలయంలో సిఎం చంద్రబాబు నాయుడును కలిసి కోటి రూపాయల




## కోటి విరాళం అందచేసిన వైద్య దంపతులు

అందించారు.పేదల వైద్యం కోసం పెద్ద మనసుతో ముందుకొచ్చిన వంశీకృష్ణ, ప్రతిభ దంపతులను చంద్రబాబు అభినందించారు. రాజధాని అమరావతి నిర్మాణంలోనూ ఎన్ఆర్ఐలు పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. చెక్కును హిందూపురం ఎమ్మెల్యే, బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్ బాలకృష్ణకు చంద్రబాబు అందజేయనున్నారు. రాజధానిలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి ప్రభుత్వం 15 ఎకరాలు కేటాయించింది. ఇటీవల క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని ఆసుపత్రి చైర్మన్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పరిశీలించారు. స్థలం వద్ద విద్యుత్ హై టెన్షన్ తీగలను తొలగిస్తే ఆసుపత్రి నిర్మాణ పనులు మొదలు పెడతామని అన్నారు. ఈ నేపథ్యంలో వంశీకృష్ణ,ప్రతిభ దంపతులు సిఎం కు విరాళం అందజేశారు. చంద్రబాబును కలిసిన వారిలో డాక్టర్ ప్రతిభతో పాటు ఆమె తండ్రి నూతలపాటి సురేంద్రబాబు, ఇతర కుటుంబ సభ్యులు,పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

సార్వత్రిక ఎన్నికల్లో మాత్రం బాగా దెబ్బతిని మెజార్టీకి దూరంగా ఉండాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇదో హెచ్చరికగా గుర్తించాల్సిన మోడీ..అలా చేయడం లేదు. పాలనలో మార్పు కనిపించడం లేదు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్దగా దృష్టి పెట్టడం లేదు. ఇదే ఏడాది కాంగ్రెస్ పార్టీకి కొద్దో గొప్పో కలిసొచ్చిందనే చెప్పాలి. ఎందుకంటే.. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీ ప్రతిపక్ష హోదాను దక్కించుకొంది. దీంతో లోక్‌సభలో ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా బాధ్యతలు చేపట్టారు. ఇక కేరళలోని వయనాడ్ లోక్ సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ప్రియాంకగాంధీ భారీ మెజార్టీతో గెలుపొందారు. దాంతో ఆమె సైతంపార్లమెంట్ సభ్యురాలిగా తొలిసారిగా లోక్ సభలో అడుగు పెట్టారు. ఇది ఓ రకంగా సోనియా కుటుంబానికి కలిసి వచ్చిన అంశంగా చెప్పుకోవాలి. వారికి పార్టీలో ఇక తిరుగులేదన్న విధంగా పరిస్థితి మారింది. అన్నా చెల్లెళ్లు లోక్‌సభలో, తల్లి సోనియా రాజ్యసభలో ఉన్నారు. 2004 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి సారథ్యంలో మోదీ పాలన పగ్గాలు చేపట్టిన నాటి నుంచి వరుసగా జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో.. అంటే 2019లో సైతం కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హోదాను దక్కించుకోలేదు. కానీ 2024 ఎన్నికల్లో మాత్రం ఆ పార్టీ ఆ హోదాను దక్కించుకోవడమే కాకుండా.. ప్రియాంక సైతం ఎంపీగా గెలుపొందారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీ.. తమ కుటుంబానికి కంచుకోట అయిన ఉత్తరప్రదేశ్‌లోని అమేథితోపాటు కేరళలోని వయనాడ్ నుంచి ఎన్నికల బరిలో నిలిచారు. అయితే అమేథి నుంచి బీజేపీ అభ్యర్థిగా స్మృతీ ఇరానీ బరిలో నిలిచారు. దీంతో ఈ నియోజకవర్గం ప్రజలు ఆమెకు పట్టం కట్టారు. వయనాడ్ నుంచి రాహుల్ గెలుపొందారు. ఇక 2024 ఎన్నికల పోలింగ్ మొత్తం 7 దశల్లో జరిగింది. దీంతో వయనాడ్ ఎంపీ అభ్యర్థిగా రాహుల్ గాంధీ నామినేషన్ వేశారు. తొలి దశలోనే ఈ నియోజకవర్గం పోలింగ్ జరిగింది. అనంతరం రాయబరేలి నుంచి సైతం పోటీ చేయాలని ఆయనపై పార్టీ ఒత్తిడి తీసుకు వచ్చింది. దీంతో ఆయన ఆ స్థానం నుంచి బరిలో దిగారు. ఇక ఎన్నికల ఫలితాల్లో ఆయన రెండు స్థానాల నుంచి విజయకేతనం ఎగుర వేశారు. అయితే ఈ రెండు స్థానాల్లో ఒక స్థానాన్ని ఆయన వదులుకోవాల్సి వచ్చింది. దీంతో రాహుల్ గాంధీ వయనాడ్ స్థానాన్ని వదులు కోవాగా, ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. దాంతో ఈ స్థానం నుంచి ప్రియాంక గాంధీని కాంగ్రెస్ పార్టీ బరిలో నిలిపింది. ఈ ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. అలా ఆమె సైతం లోక్ సభలో అడుగు పెట్టారు. అదీకాక.. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాల్లో మాత్రమే పాల్గొనే ప్రియాంక గాంధీ ఇలా లోక్ సభలో అడుగు పెట్టేందుకు వయనాడ్ వేదికగా మారింది. లోక్ సభలో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి మరో గొంతుక ప్రియాంక రూపంలో తోడు అయినట్లు అయింది. మొన్నటి శీతాకాల సమావేశాల్లో ఆమె గట్టిగానే నిలబడ్డారు. తన సత్తా చాటారు. హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా పరాజయం పాలైన తర్వాత ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గురించి కాంగ్రెస్ తన ఆందోళనా స్వరాన్ని పెంచింది. ఎన్నికల సమగ్రతకు సంబంధించి చాలా అంశాలున్నాయి. వాటి పట్ల భారత ఎన్నికల సంఘం స్వచ్ఛంగా వుండాల్సిన అవసరముంది. ఇదే సమయంలో ఎన్నికల సంఘం తీరుపై సుప్రీంలో కేసు కూడా దాఖలు చేసింది. ఇ.వి.ఎం లను ఎలక్ట్రానిక్ ట్యాంపరింగ్ చేసే ముప్పు కొనసాగిందన్న వాదనతో కాంగ్రెస్ గొంతెత్తుతోంది. అది కూడా ఎంపిక చేసుకున్న అంశాలపైనే, అందులోనూ ఓడిపోయిన వాటిపైనే మాట్లాడుతోంది. ఇ.వి.ఎం లకు సంబంధించి అవకతవకల ముప్పు వుందని సూచించేలా పరోక్షంగా లేదా ముందుగానే ప్రోగ్రామింగ్ చేయడం ద్వారా ట్యాంపరింగ్ జరిగి వుంటుందన డానికి ఎలాంటి ఆధారాలు లేవని కాంగ్రెస్ నేతలే కొందరు బహిరంగంగా అభిప్రాయపడ్డారు. ఇద్దరు ప్రతిపక్ష నేతలు నేషనల్ కాన్ఫరెన్స్ నేత, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ కూడా ఈ ఆరోపణలతో తమకు సంబంధం లేదని అన్నారు. ఇ.వి.ఎం లలో చాలా కచ్చితంగా, తెలివిగా అవకతవకలకు పాల్పడ్డారని భావించేందుకు వీల్లేదు. ఎందుకంటే, కొన్ని రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించింది, మరికొన్ని రాష్ట్రాల్లో ఓడిపోయింది. కాబట్టి ఇక్కడ ఆ లాజిక్ పని చేయడం లేదు. ఇదంతా కాకపోయినా 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజారిటీని సాధించలేకపోయింది. పైగా, ఈ ఫలితాలన్నీ మరీ ముఖ్యంగా హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్ ఫలితాలు సామాజిక, రాజకీయ సమీకరణలు ఎలా పనిచేసినవో సరిగానే వివరించాయి. మహారాష్ట్రలో ఇవిఎంల ట్యాంపరింగ్‌పై సుప్రియా కూడా విభేదించారు. ఇలా జరిగివుంటే అందరం ఓడిపోయేవారమన్న భావనను వ్యక్త పరిచారు. అంతెందుకు ఇవిఎంల ట్యాంపరింగ్ జరిగివుంటే బిజెపి కేంద్రంలో భారీ మెజార్టీతో గెలిచేవారు. రాయబరేలీ, అమేథీ, వయనాడ్‌లలో కూడా బిజెపి గెలిచివుండేది. కాబట్టి ఈ విషయాల జోలికి ఇక పోకపోవడమే మంచిది. ఇవిఎంల గురించి గతంలో ఎన్నికల సంఘం పలుమార్లు వివరణ ఇచ్చింది. కాంగ్రెస్ ఈ విషయంలో అతిగా మాట్లాడడం మానుకోవాలి. ఎందుకంటే ఇవిఎంల ట్యాంపరింగ్ జరిగివుంటే కాంగ్రెస్ ఈ స్థాయికి వచ్చేది కాదు. అలాగే మోడీ కూడా భారీ మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే వారు. ఇకపోతే మోడీ కూడా ఎన్నికల ఫలితాలను బేరీజు వేసుకుని ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై దృష్టి పెట్టాలి. క్షుద్ర రాజకీయాలు మాని ప్రజా సంక్షేమంపై దృష్టి సారించకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. కాంగ్రెస్ కూడా ప్రజల సమస్యలు ఎజెండాగా నిర్మాణాత్మక విపక్ష పాత్రను పోషించాలి.

పాధ్యాయుడిగా పని చేస్తున్న కోట లక్ష్మణ్ ఉపాధ్యాయ వృత్తిలో 20 సంవత్సరాలు చేసిన సేవకు గుర్తింపుగా, తెలుగు భాషలో,సాహిత్య రంగంలో చేస్తున్న కృషికి చేయూతగా అమెరికా కు చెందిన డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారు గౌరవ

గ్రామస్తులు ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జ్యోష్ణ రాణి, గ్రామస్తులు బూడిద గణేష్, అల్లం కుమార్ స్వామి, మాదరబోయిన కిషన్ యాదవ్, బావు రవి లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# దళిత ప్రధానోపాధ్యాయుడిపై దౌర్జన్యం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

## కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్ల కార్డులతో నిరసన

**ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31:** రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కే రాములు అయ్యప్ప మాల వేసుకున్న ఎనిమిదో తరగతి విద్యార్థికి కాలు తాకిందనే నెపంతో విధి నిర్వహణలో ఉన్న దళిత హెడ్మాస్టర్ రాములును 50 మంది మతోన్మాద ముసుగులో కులం పేరుతో దూషించి దాడికి పాల్పడిన దుండగుల పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందిపాటి మనోహర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, యర్రా శ్రీనివాసరావు, అంబేడ్కర్ ప్రజా సంక్షేమం సంఘం రాష్ట్ర అధ్యక్షులు లింగాల రవికుమార్ లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం ఖమ్మం స్థానిక జడ్పీ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత ప్రధానోపాధ్యాయుడుపై దాడిని ఖండిస్తూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్ల కార్డులతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 21న పాఠశాల ఆవరణలో విద్యార్థులందరినీ కూర్చోబెట్టి పాఠ్యాంశం బోధిస్తున్న సందర్భంలో అక్కడికి ఇక్కడికి తిరగటం వల్ల 8వ తరగతి చదువుతున్న అరుణ్ అనే విద్యార్థి అయ్యప్ప మాల వేసుకుని కూర్చున్నాడు అతనికి చూడక కాలు తాకడంతో కుటుంబ సభ్యులు మిగతా అయ్యప్ప స్వామి మాల వేసుకున్న వారికి విద్యార్థి సమాచారం అందించడంతో డిసెంబర్ 23న పాఠశాలపైకి ఒకేసారి అయ్యప్ప మాలలు వేసుకున్న వారు మరి కొంత మంది సివిల్ డ్రెస్ లో ఉన్నటువంటి మొత్తం 50 మంది జైశ్రీరామ్, జైఅయ్యప్ప అనుకుంటూ ప్రదానోపాధ్యాయుడుపై దౌర్జన్యానికి పాల్పడ్డారని, పాఠశాల ఉపాధ్యాయులు ఎంత మేరకు నచ్చ చెప్పిన వినకుండా సభ్య సమాజం తలదించుకునేలా ప్రధాన ఉపాధ్యాయుడుచే విద్యార్థి కాళ్లు మొక్కించారు ఇది మతోన్మాదులు మనువాదులు చేసిన దుశ్చర్య అని వారు విమర్శించారు.




ఆచార్యదేవోభవ అని కొలిచే వారికి ఉన్మాదం తలకెక్కిందన్నారు. తండ్రి, కొడుకు కాళ్లు మొక్కడం ఎక్కడైనా చూసామా అని వారు ప్రశ్నించారు? కాళ్లు మొక్కించే టైంలో కులం పేరుతో దూషించడమే కాకుండా దౌర్జన్యానికి పాల్పడ్డారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా దానిని వెనక్కి తీసుకోవాలని హెచ్ఎం ను మానసిక ఒత్తిడి చేసి భయభ్రాంతులకు గురి చేయడం హేయనీయమన్నారు. విధి నిర్వహణలో ఉన్న దళిత ప్రధానోపాధ్యాయుడిపై ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై వీడియో ఫుటేజ్ ఆధారంగా తక్షణమే వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లు తక్షణమే జోక్యం చేసుకొని వారిపై చర్యలు తీసుకోవాలని, లేనట్లయితే రాష్ట్రవ్యాప్త ఆందోళన చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆధునిక సమాజంలో ఇలాంటి ఆటవిక చర్యలను ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, పౌర సమాజం ఖండించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ, మాచర్ల గోపాల్, సి హెచ్ వీరభద్రం, జె. కిరణ్, గుమ్మడి భిక్షం, గౌర్రిముచ్చు శాంతయ్య, మండల జగదీశ్, వ్య కా స నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వరరావు, పడిగేల నాగేశ్వరరావు, కెజికేఎస్ జిల్లా అధ్యక్షులు బోడపట్ల సుదర్శన్ ఏ ఎం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ పేరు చెప్పి

## నిరుద్యోగులకు టోకరా

## కిలాడీ జంటను అరెస్టు చేసిన పోలీసులు



**న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31 :** రాజకీయ నాయకులు తమకు తెలుసని, వారిని కలిపిస్తామని చెబుతూ అమాయక ప్రజల నుంచి డబ్బులు గుంజేవాళ్ల గురించి మనం చాలా సందర్భాల్లో విన్నాం. కానీ ఓ కిలాడీ జంట మాత్రం అంతకంటే హైప్రొఫైల్ మోసాలకు పాల్పడింది. ఏకంగా ప్రధాని నరేంద్రమోదీ పేరును అడ్డంపెట్టుకుని కోట్లు కొల్లగొట్టింది. ప్రధాని మోదీ కార్యదర్శి కుటుంబ సభ్యులమని నమ్మించి, కాంట్రాక్టుల పేరుతో అనేక మంది నుంచి కోట్లల్లో కమిషన్‌లు తీసుకుంది. చివరకు బండారం బయటపడటంతో కటకటాలపాలైంది. వివరాల్లోకి వెళ్తే.. ఒడిశాకు చెందిన 38 ఏళ్ల హన్సితా అభిలిప్సా, అనిల్ మొహంతి ఇద్దరూ భార్యాభర్తలు. వీరు భువనేశ్వర్‌లోని ఇన్ఫోసిటీ ప్రాంతంలో ఓ విలాసవంతమైన భవనం అద్దెకు తీసుకుని కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. అభిలిప్సా తాను ప్రధాని నరేంద్ర మోదీ ప్రధాన కార్యదర్శి పీకే మిశ్రా కూతురునని చెప్పి పలువురిని పరిచయం చేసుకుంది. అందరినీ నమ్మించేందుకు అనేక మంది రాజకీయ ప్రముఖులతో కలిసి దిగిన ఫొటోలను కార్యాలయంలో పెట్టుకుంది. ఆమె భర్త మొహంతి కూడా తాను మిశ్రా అల్లుడినని పలువురిని నమ్మించాడు. ఈ విధంగా వారు ప్రభుత్వం నుంచి టెండర్లు ఇప్పిస్తామని, ఏవైనా పనులు కావాలన్నా చేసిపెడుతామని ప్రచారం చేసుకున్నారు. వారి మాటలు నమ్మిన వారి నుంచి కమిషన్‌ల పేరుతో కోట్ల రూపాయలు పిండుకున్నారు. అభిలిప్సా.. మై నింగ్, నిర్మాణం, వ్యాపార రంగాలకు చెందిన ధనవంతులను లక్ష్యంగా చేసుకుని వారితో పరిచయాలు పెంచుకుంది. వారి నుంచి కోట్లు వసూలు చేసింది. అయితే కమిషన్ ముట్టజెప్పినా కాంట్రాక్టులు ఇప్పించకపోవడంతో వారిపై ఈ నెల 26న ఓ వ్యక్తి ఫిర్యాదు చేశాడు. దాంతో కిలాడీ జంట బాగోతం బయటపడింది. పోలీసులు ఆ జంటను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# పూర్వ వైభవం దిశగా చేర్యాల పెయింటింగ్..!

**-చేర్యాల పెయింటింగ్ పట్ల ఆసక్తి కనబరుస్తున్న విద్యార్థులు**
**-జాతీయస్థాయి అవార్డు అందుకున్న ధనాలకోట నాగేశ్వర్**

**నిర్మల్ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31:** పూర్వ వైభవం దిశగా చేర్యాల పెయింటింగ్ కళ ముందుకు వెళుతుంది. ప్రస్తుత ఆధునిక యుగంలో ఎన్నో కళలు అంతరించి పోతున్నాయి. ఇందులో పెయింటింగ్ సైతం ఉంది. అయితే అంతరించి పోతున్న చేర్యాల పెయింటింగ్ కళ ప్రస్తుతం ప్రాచుర్యం పొందడంతో పూర్వ వైభవం సాధిస్తుంది. దాదాపు 400 సంవత్సరాల నుంచి ప్రాచీన కళ వెలుగులోకి వచ్చింది. చేర్యాల పెయింటింగ్ కళ సాంప్రదాయకళ, భారత ప్రభుత్వ హస్తకళ విభాగం ద్వారా గుర్తించబడింది. దేశంలోనే కాకుండా విదేశాల్లో సైతం చేర్యాల పెయింటింగ్ కళను నేర్చుకోవడానికి విద్యార్థులు ఆసక్తికరపరుస్తున్నారు. చేర్యాల పెయింటింగ్ కళ తెలంగాణ రాష్ట్రంలోని సిద్దిపేట జిల్లా చేర్యాల గ్రామానికి చెందినదిగా చెప్తారు. సాంప్రదాయకళలో అద్భుత నైపుణ్యం కలిగి డి. చంద్రయ్య కుమారుడైన ధనాలకోట నాగేశ్వర్ జాతీయ అవార్డు అందుకోవడంతో అధికంగా ప్రాచుర్యం పొందింది. కళా రూపంలో చిన్నతనం నుండి మునిగిపోయి అద్భుత నైపుణ్యాలను కనబరుస్తూ దేశ విదేశాలలో ఎందరికో కళను అందిస్తున్నారు. 2003లో రాష్ట్ర అవార్డును, 2004లో తెలుగు యూనివర్సిటీ అవార్డును, కళామణి అవార్డు అనేక అవార్డులు అందుకున్నారు. శిల్పారామం, సాలార్జంగ్ మ్యూజియం, హైదరాబాద్- చెన్నై -దేశ రాజధాని ఢిల్లీలో చేర్యాల పెయింటింగ్స్ చిత్రాలు ప్రముఖ స్థలంలో కనిపించడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం. స్పీక్ మేసి వంటి సంస్థలలో చేర్యాల పెయింటింగ్ లో తన నైపుణ్యాన్ని పంచుకుంటూ దేశమంతట ఎన్నో వీర్కు షాపులు నిర్వహిస్తున్నారు. పెయింటింగ్స్ ఓవెన్ పురాణాలు- జానపద కథలు నుండి ఆకర్షణీయమైన కథలను ప్రదర్శిస్తాయి. అదేవిధంగా వాటిని వర్ణిస్తాయి. ఒక కథకుడు చిత్రాన్ని ఇచ్చే కథలను వివరిస్తాయి. చేర్యాల పెయింటింగ్ కళ అందరిని మంత్రముగ్ధులను చేస్తుంది. స్కూల్ పెయింటింగ్ విభాగంలో 2007లో భౌగోళిక సూచిక (జి)ట్యాగ్ ద్వారా దానిని ప్రత్యేక మూలం మరియు సాంస్కృతిక ప్రత్యేకతని గుర్తిస్తూ అర్హత పొందింది. గత వారం రోజుల నుండి మండల కేంద్రమైన ముథోల్ లోని రవీంద్ర ఉన్నత పాఠశాల, బాసరలోని ట్రిపుల్ ఐటీ తోపాటు బైంసాలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు పెయింటింగ్ లో చక్కని నైపుణ్యాన్ని నేర్పిస్తున్నారు. అంతరించిపోతున్న చేర్యాల పెయింటింగ్స్ కళా నైపుణ్యాన్ని విద్యార్థుల్లో పెంపొందించడం ద్వారా రాబోయే తరాలకు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా ఉండే చేర్యాల పెయింటింగ్ ను సజీవంగా ఉంచేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు.



**మంథని యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31:** పేద ప్రజలకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అండగా నిలుస్తున్నారు. అనారోగ్య బాధితులకు మంత్రి శ్రీధర్ బాబు అధిక మొత్తంలో ఎల్ఓసిలు మంజూరు చేపిస్తూ భరోసా కల్పిస్తున్నారు. మంథని నియోజకవర్గం కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామానికి చెందిన పోలు దాసరి సాకేత్ వర్మ గుండె వైద్య చికిత్సకు సంబంధించిన నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతు సహాయం కొరకు తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను సంప్రదించగా వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2 లక్షల 50 వేల ఎల్ఓసి మంజూరు చేయించారు.మంత్రిదుద్దిళ్ల శ్రీధర్‌బాబుఆస్పత్రి సహాయ కులు మంగళవారం వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోఎల్ఓసి పత్రాలను అందజేశారు. 2 లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కు సాకేత్ వర్మ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



**కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31:** జాతీయస్థాయి పోటీలకు పాలకుర్తి మండలం కన్నాల జీడి నగర్ యూనివర్సల్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు.మహారాష్ట్ర, పాలఘర్ లో జనవరి 1 నుండి 5 వ తేదీలలో జరిగే థాగ్ అఫ్ వార్ జాతీయ స్థాయి పోటీలలో ఎన్ బాలాజీ నాయక్ పి నిహాల్ గౌడ్ లు ఎంపికైనట్లు వ్యాయమ ఉపాధ్యాయుడు తెలిపారు,ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఇస్మాయిల్ మరియు ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అఫ్జల్ విద్యార్థులని అభినందించారు..

# ముధోల్ లో పట్టపగలే దొంగతనం

**ముధోల్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31:** దొంగలకు దొంగతనాలు చేయడం, చాలా తెలికైపోయింది. అలా వచ్చి, ఇలా పని కానించి వెళ్లిపోతున్నారు. పగటి పూట దొంగతనాలకే దొంగలు మొగ్గు చూపుతున్నట్టు నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రంలోని సాయి మాధవ్ నగర్ లో జరిగిన ఘటనే అందుకు నిదర్శనం. కాలనీ కి చెందిన డికొండవర్ సాయినాథ్ ఒక దర్జీ షాపుకి, భార్య అంగన్వాడీ టీచర్ పనికి వెళ్లినారు. మంగళవారం మధ్యాహ్నం 12.45 గంటల సమయంలో ఇంటికి తిరిగి వచ్చే సరికి ఇంటి తాళం పగులగొట్టి బీరువాలో ఉన్న డబ్బు, బంగారు, వెండి నగలు గుర్తు తెలియని వ్యక్తులు దోచుకెళ్లారు. దీంతో జరిగిన ఘటనపై ముధోల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై కె. సంజీవ్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం 4 తులాల బంగారం,50 తులాల వెండి తో పాటు, రూ. 40 వేల నగదు చోరీ అయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని, దీనిపై కేసు నమోదు చేసుకుని, డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం తో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# కొత్త ఉత్సాహం కొనసాగాలి

**- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ఖమ్మం యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31:** కొత్త ఏడాది... కొత్త ఆశలు.... కొత్త కోరికలు.... కొత్త లక్ష్యాలు.... కొత్త ఆశయాలు.... కొత్త నిర్ణయాలు.. కొత్త ఉత్సాహంతో కలకాలం ఉండాలని కోరుకుంటున్నట్లు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు 2025 నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఇంటింటా ఆనందాలు.... ప్రతీ కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.



రాజకీయాల్లో ఉత్థానపతనాలు సహజం. ఎన్నికల్లో గెలుపోటములు కూడా అంతే సహజం. ఈ యేడాది జరిగిన ఎన్నికల్లో పలు పార్టీలు అలా లబ్ది పొందాయి. ఎపిలో చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగా జగన్..అసమర్థ విధానాలతో ఓటమి చెందారు. కనీసం పోటీ కూడా ఇవ్వలేక పోయారు. అయినా ఆయనలో ఆత్మపరిశీలన జరగడం లేదు. ఎందుకు ఓడామన్నది తర్కించడం లేదు. అయితే జనసేన అనూహ్యంగా ప్రజల్లో దూసుకుని వచ్చింది. ఇప్పుడు ఓ రకంగా ప్రత్యమా÷-నాయ నేతగా పవన్ కళ్యాణ్ ఎదిగారు. డిప్యూటి సిఎంగా సమస్యలపై ఆయన స్పందిస్తున్న తీరు కూడా ప్రజల్లో మంచి పేరును తీసుకుని వస్తోంది. అలాగే తెలంగాణలో కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ఒక్కటంటే ఒక్క పార్లమెంట్ సీటు కూడా గెల్చుకోలేక పోయింది. ఇది కూడా ఆ పార్టీ అనుసరించిన మూర్ఖ నిర్ణయాల కారణంగానే అని చెప్పవచ్చు. అసెంబ్లీ ఎన్నికల నుంచి పార్లమెంట్ ఎన్నికలు వచ్చేసరికి బిఆర్ఎస్ ప్రజల్లో పూర్తిగా నిస్తేజం పొందింది. అయితే ఆరుసీట్లతో బిజెపి పంటపండింది. ఇక దేశ రాజకీయాల్లోకి పరికిస్తే ఓ రకంగా కాంగ్రెస్ మళ్లీ కొంత పుంజుకోగలిగింది. విపక్షస్థాయికి ఎదిగింది. ఈ ఎన్నికల్లో అధికారం తమదే అని భావించినా..రాహుల్ నాయకత్వం పట్ల ప్రజల్లో అప్పుడే నమ్మిక కుదరలేదు. అయితే చెల్లి ప్రియాంక ను మాత్రం ఎంపిగా గెలిపించుకున్నారు. అలాగే ప్రతిపక్షనేత హోదాతో రాహుల్ ఓ పెద్దపదవినే అందుకునే అదృష్టం ఈ యేడాది కలిగింది. ఇకపోతేమరోమారు ప్రధాని పదవి చేపట్టిన మోడీ చావుతప్పి కన్ను లొట్టపోయినట్లుగా గెలిచారు. అధికార పీఠానికి దూరమయినా..ఎన్డీఎ పక్షాల మద్దతుతో ప్రధాని కాగలిగారు. ఆయన అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు ప్రజల నడ్డి విరుస్తున్నాయి. అందుకే బిజెపిపై ప్రజల్లో వ్యతిరేకత వస్తోంది. అయినా దీనిని మోడీ కానీ, బిజెపి కానీ గుర్తించడం లేదు. మోడీ ఆర్థిక విధానాలు, జిఎస్టీ దాడులు ఇలాగా సాగితే జమిలి ఎన్నికలు పెడితే బిజెపి ఊడ్చిపెట్టుకుపోవడం ఖాయం. ఇలా రాజకీయ రంగం విషయాని కొస్తే 2024 కొందరికి మధురస్మృతులను మిగిలిస్తే.. మరికొందరికి ఎప్పటికీ మర్చిపోలేని అనుభవాలను నేర్పింది. అహంకారంతో వ్యవహారిస్తే ఎలా ఉంటుందో ప్రజలు నాయకులకు రుచి చూపించారు. ఏదైనా ఏకపక్ష నిర్ణయాలు ప్రజాస్వామ్యంలో మంచిదికాదనే సందేశాన్ని ప్రజలు ఇచ్చిన సంవత్సరంగా 2024 మిగిలిపోతుంది. అయితే ఇదే సందర్భంలో జమిలి ఎన్నికలపై ఈ యేడు కసరత్తు మొదలయ్యింది. జమిలి ఎన్నికల నిర్వహణ మంచిదే అయినా..రాజకీయ సంస్కరణలు లేకుండా జమిలి ఎన్నికలు నిర్వహించినా లాభం ఉండబోదు. ప్రధానంగా రాజకీయ నేరాలకు అడ్డుకట్ట పడాలి. నేరస్థులు రాజకీయంగా లబ్దిపొందుతున్న వేళ..అలాంటి వారు రాజకీయాల్లో అడుగిడకుండా చేయాలి. ఇకపోతే ఏటా ఎన్నికల్లో డబ్బు ప్రమేయం పెరిగిపోయింది. రాజీయాలను నల్లడబ్బు ప్రభావం చేస్తోంది. వ్యాపార వేత్తలు, చీకటి వ్యాపారులు రాజకీయాలను శాసిస్తున్నారు. గూండాలు, రైడీలు

తక్షణం రద్దయిపోయేలా చట్టం లో సంస్కరణ రావాలి. దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించడమే సర్వరోగ నివారణి అంటున్న, మోడీ ముందుగా ఇలాంటి సంస్కరణు చేపడితే దేశంతో పాటు ప్రపంచం కూడా హర్షజస్తుంది. అలాగే వరుసగా గెలవడం అన్నది ఓ రికార్డుగా ప్రచారం చేసుకుంటున్నారు. అలా కాకుండా ఒక్కరికి రెండుసార్లు మాత్రమే అవకాశం అన్న చట్టం రావాలి. లేకుంటే గాంధీ కుటుంబం, కెసిఆర్ కటుఉంబం, చంద్రబాబు కటుఉం, లాలూ, ములాయం కుటుంబాలే రాజ్యమేలుతుంటాయి. లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి జమిలి ఎన్నికలు నిర్వహిస్తే ఖర్చు తగ్గుతుందని, అభివృద్ధిపై దృష్టి సారించవచ్చని, శాంత్రిభద్రతల సమస్యలు ఉండదని కేంద్ర ప్రభుత్వం వాదిస్తోంది. కానీ జమిలి ఎన్నికలు జరిగినప్పటికి లోక్‌సభ, శాసనసభలు ముందే రద్దు కావనే గ్యారంటీ ఏమిటని రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడితే ఏదైనా సాధ్యమే. ఎన్నికల్లో ధనబలం నిరోధించేలా, ఒక్కరే పలుమార్లు ఎన్నికయ్యేలా ఉన్న వెసలుబాటును తొలగించాలి. ఇలాంటి ఎన్నికల సంస్కరణలు తక్షణావసరం అని గుర్తించాలి. పారదర్శకమైన పాలనకు బాటలు వెయ్యాలంటే జమిలితో పాటే, ఎన్నికల విధానాన్ని సంస్కరించాల్సి ఉంది. లెక్కకు మించిన కుంభకోణాలతో కోటానుకోట్లు కొల్లగొట్టిన నేతలు చట్టసభల్లో శాసననిర్మాతలుగా మన కళ్లముందే నిలబుడుతున్నారు. చట్టసభల్లో నేరచరితగలవారు, నేరారోపణలు ఎదుర్కొంటున్నవారు 25 నుంచి 50 శాతానికి ఎగబాకారు.

నేరస్తులు ఎన్నికల్లో పోటీ చేయకుండా ముందుగా అడ్డుకట్ట పడాలి. అలాగే ఒక్కరే జీవితాంతం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయకుండా చూడాలి. చట్టసభల్లో నేరస్థులకు తావులేకుండా చేయాలన్న సుప్రీం సూచనలు శిరోధార్యం కావాలి. ఎన్నికల వ్యవస్థని సమూలంగా ప్రక్షాళించాలి.

ప్రజాస్వామ్య వ్యవస్థని కంటికి రెప్పలా సర్వ స్వతంత్రంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించే బలమైన అధికారం ఉన్న ఎన్నికల కమిషన్ రావాల్సి ఉంది. కఠినమైన ఎన్నికల సంస్కరణలు అమలు చేసి, ప్రజల్లో భారతీయ ఎన్నికల వ్యవస్థపై నమ్మకాన్ని పునరుద్ధరించాలి. అప్పుడే జమిలి ఎన్నికలకు వెళితే అర్థం ఉ ంటుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో రాజకీయం చేస్తున్న వారంతా నిజాయితీగా ఆలోచన చేయాలి. లేకుంటే ప్రజలు ఏదో ఒక సమయంలో వారికి వాతలు పెట్టడం ఖాయం.

# నేతలకు లీగల్ సపోర్ట్

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31:** పుష్కర కాలం ఉద్యమం. పదేళ్ల పాలన..ఇప్పుడు ఏడాది పాటు అపోజిషన్ రోల్. ఇది బీఆర్ఎస్ హిస్టరీ. కానీ ఉద్యమంలో కూడా ఫేస్ చేయనన్ని కేసులు ఎదుర్కొంటున్నారు ఆ పార్టీ నేతలు. అధికార పార్టీ మీద దూకుడు మీద పోరాడుతోన్న నేతలందరికీ వరుస చిక్కులు వచ్చి పడుతున్నాయి. దీంతో పార్టీ పరంగా లీగల్ సపోర్ట్ ఇవ్వాలని భావిస్తోంది గులాబీ అధిష్టానం. పోలీస్ కేసుల నుంచి నేతలకు రిలీఫ్ కలిగించేందుకు స్పెషల్ లీగల్ టీమ్‌తో భరోసా కల్పిస్తోంది.క్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు గులాబీ నేతల వరకు అందరూ పోలీస్ కేసులతో సతమతం అవుతున్నారు. సోషల్ మీడియా పోస్టులు..బహిరంగ స్టేట్‌మెంట్లు ఇచ్చినా ఇబ్బందులు తప్పడం లేదంటున్నారు గులాబీ నేతలు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద పోరాడుతోన్న తమ పార్టీ నేతలను పోలీసు కేసులతో బెదిరించే ప్రయత్నం జరుగుతోందని బీఆర్ఎస్ మండిపడుతోంది.పార్టీ కీలక నేతలు కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు ఇప్పటికే కేసులు ఎదుర్కొంటున్నారు. లగచర్ల ఘటనలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి జైలుకు వెళ్లారు. బెయిల్‌పై వచ్చిన తర్వాత ఆయన మరోసారి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడంతో నరేందర్ రెడ్డిపై చర్యలు తీసుకునేందుకు పోలీసులు రెడీ అవుతున్నారట.తెలంగాణ ఉద్యమ సమయం నుంచి గులాబీ పార్టీ నేతలు క్షేత్రస్థాయిలో మిగిలిన రాజకీయ పార్టీల కంటే ఎంతో ముందుండే వారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కూడా అధికార పార్టీ నేతలుగా అదే దూకుడును ప్రదర్శించారు. దాదాపు 12 ఏళ్లపాటు ఉద్యమంలో పదేళ్లు ప్రభుత్వంలో గులాబీ నేతలు హల్చల్ చేశారు. అయితే పార్టీ ఓటమితో ప్రతిపక్షంలోకి వచ్చిన ఏడాదిలోపే కీలక నేతలంతా సైలెంట్ అయిపోయారు. ఉద్యమ సమయం నుంచి పార్టీలో చురుగ్గా వ్యవహరించిన ఎంతోమంది యువనేతలు ప్రభుత్వంపై దూకుడుగా పోరాడేందుకు వెనకడుగు వేస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.పార్టీలో, ప్రభుత్వంలో చక్రం తిప్పిన నేతలు అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తుండటం తీవ్ర చర్చకు దారితీస్తోంది. అధికారంలో ఉన్నప్పుడు అన్నీ అనుభవించిన ఆ నేతలు ఇప్పుడు సైలెంట్ కావడం వెనుక కారణాలు ఏమిటన్న గుసగుసలు గులాబీ నేతల్లో వినిపిస్తున్నాయి. ఈ సమయంలో నేతలు సైలెంట్‌గా మారడంతో..గులాబీ పార్టీ కూడా రూటు మార్చింది. పార్టీ నేతలకు చట్టపరంగా ఇబ్బందులు ఎదురైనా వారికి అండగా ఉండాలన్న నిర్ణయానికి వచ్చింది.లగచర్ల ఘటనలో జైలుకెళ్లిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సహా రైతులకు న్యాయ సహాయం అందజేసింది పార్టీ. లీగల్ సెల్ బాధితుల పక్షాన భరోసా కల్పిస్తూ అండగా నిలబడుతుంది. అయితే పార్టీ లీగల్ సెల్‌ను మరింత పటిష్టం చేయాలని గులాబీ బాస్ ప్రత్యేక దృష్టి పెట్టారట. అవసరమైతే కీలక కేసుల్లో అత్యున్నత స్థాయి న్యాయవాదులను కూడా నియమించుకోవాలని స్పష్టమైన ఆదేశాలిచ్చారట.ఇటీవల కేటీఆర్‌పై నమోదైన ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఢిల్లీకి చెందిన న్యాయవాదిని పార్టీ ఎంగేజ్ చేసింది. కేటీఆర్‌కే కాదు పార్టీకి చెందిన ఏ నేతకు కేసుల పరంగా ఇబ్బందులు వచ్చినా లీగల్‌గా అన్ని విధాలుగా అండగా నిలవాలని భావిస్తోందట. ప్రభుత్వంపై పోరాటం చేసే క్రమంలో కేసులు నమోదైతే..లేక స్కామ్‌లు, అక్రమాలు అంటూ ఇబ్బందులు ఎదురైతే న్యాయస్థానం తలుపు తట్టడమే అస్త్రమని భావిస్తుంది గులాబీ పార్టీ.పార్టీ లీగల్ సెల్‌కు ఇప్పటికే రూ. 10కోట్లు కేటాయించారు గులాబీ బాస్. అవసరమైతే మరిన్ని నిధులు ఇచ్చేందుకు కూడా రెడీగా ఉన్నారట. అంతేకాదు ఢిల్లీ స్థాయిలో కూడా లాయర్లను హైర్ చేసుకోవాలని..న్యాయపోరాటం విషయంలో వెనక్కి తగ్గొద్దని చెప్తున్నారట. ఒకవేళ తాము బయటికి వస్తే పాత కేసులు..గతంలో చేసిన దందాల వెలుగులోకి వస్తాయని భయపడుతున్న నేతలకు లీగల్ ఫైట్‌తో భరోసా కల్పించి..పార్టీని స్ట్రాంగ్‌గా ఉంచాలని భావిస్తున్నారట కేసీఆర్.అందుకే రాబోయే నాలుగేళ్లు ఓ వైపు ప్రజాక్షేత్రంలో పోరాడుతూనే.. కేసులు నమోదైతే న్యాయ పోరాటానికి కూడా సిద్ధంగా ఉండాలని ఫిక్స్ అయ్యారట. చూడాలి మరి గులాబీ బాస్ వ్యూహం ఎంతవరకు సక్సెస్ అవుతుందో.

# యువత మాదకద్రవ్యాల బారీన పడకుండా చర్యలు తీసుకోవాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ**



**జోగులాంబ గద్వాల యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31:** యువత మాదకద్రవ్యాల బారీన పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ ఆదేశించారు. మంగళవారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నియంత్రణ, వాటి దుష్ప్రభావాలపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలనకై అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోనూ కమిటీలు ఏర్పాటు చేసి మాదక ద్రవ్యాల వైపు విద్యార్థులు ఆకర్షితులు కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా సంస్థల్లో విద్యార్థుల అలవాట్లను పరిశీలించాలని, మాదక ద్రవ్యాల వాడకం వల్ల వచ్చే నష్టాలను వివరించాలని ఆదేశించారు. పాఠశాలలో పేరెంట్, టీచర్ మీటింగ్‌లో డ్రగ్స్ నిర్మూలన గురించి చర్చించాలని సూచించారు. మారుమూల గ్రామాలు, బార్డర్ గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గంజాయి మొక్కలు కనిపిస్తే పోలీసు, ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ అధికారులు తనిఖీ చేయాలన్నారు. మాదక ద్రవ్యాలు, గంజాయి రవాణా కాకుండా చెక్‌పోస్టుల వద్ద పకడ్బందీ నిఘా ఏర్పాటు చేయాలన్నారు. నేటి యువతపై తల్లిదండ్రులు నిరంతర పర్యవేక్షణ ఉంచాలని, తప్పుడు దారులలో వెళ్లకుండా జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు. యువత ఉజ్జ్వల భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాల వినియోగాన్ని జిల్లాలో పూర్తిగా అణచివేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములని సూచించారు. ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, డిడబ్లుఓ సునంద, ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి గణపతి రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లిక్కర్ వ్యాపారం 1000 కోట్లపైనేనా



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31:** కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టేందుకు కొన్ని గంటల సమయం మాత్రమే ఉంది. కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టాలంటే సంబరాలు అంబరాన్ని తాకాల్సిందే. తెలంగాణలో ఈసారి డిసెంబర్ 31 సెలబ్రేషన్స్ సందర్భంగా భారీగా మద్యం అమ్మకాలు ఉంటాయని అంచనాలు వేస్తున్నారు. డిసెంబర్ 31న ఒక్కరోజే దాదాపు వెయ్యి కోట్ల రూపాయల మద్యం సేల్స్ అయ్యే ఛాన్స్ ఉందని ఎక్సైజ్ వర్గాలు భావిస్తున్నాయి.మరో రెండు రోజుల్లో ఇయర్ ఎండ్ అవుతోంది. దీంతో సెలబ్రేషన్స్ కోసం అంతా రెడీ అయిపోతున్నారు. ఆరోజు ఎలా ఎంజాయ్ చేయాలి అనే దానిపై పక్కాగా ప్లాన్ చేసుకుంటున్నారు. ఆరోజు చుక్క, ముక్క లేకుండా వేడుకలు జరగవు. మరీ ముఖ్యంగా మందుప్రియులు డిసెంబర్ 31న పీకల దాకా తాగి గడిచిన ఏడాది జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉంటారు. కొత్త ఏడాది కలిసి రావాలని కోరుకుంటూ వేడుకలు చేసుకుంటారు. దీంతో తెలంగాణలో డిసెంబర్ 31న మద్యం ఏరులై పారుతుంది.డిసెంబర్ 31న దాదాపు వెయ్యి కోట్ల లిక్కర్ సేల్ జరిగే అవకాశం ఉందని ఎక్సైజ్ శాఖ భావిస్తోంది. డిసెంబర్ 31న కొత్త ఏడాది వేడుకలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే మద్యం స్టాక్ డిపోల నుంచి వైన్ షాపులు, బార్లకు పంపిణీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 2వేల 620 మద్యం దుకాణాలు ఉండగా.. 19 మద్యం డిపోల ద్వారా ప్రభుత్వం లిక్కర్ సరఫరా చేస్తోంది. మూడు రోజుల్లో దాదాపు 565 కోట్ల విలువైన మద్యం లిస్ట్ చేసినట్లు ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. ఇవాళ మద్యం డిపోలకు సెలవు అయినప్పటికి.. డిసెంబర్ 31ను దృష్టిలో పెట్టుకుని లిక్కర్ స్టాక్ పంపిణీకి ఓపెన్ లో ఉంచారు. మొత్తంగా ఈ డిసెంబర్ 31న ఒక్కరోజే వెయ్యి కోట్ల అమ్మకాలు జరిగే అవకాశం ఉందని మద్యం వ్యాపారులు, ఎక్సైజ్ అధికారులు భావిస్తున్నారు.మరోవైపు న్యూఇయర్ సెలబ్రేషన్స్ నేపథ్యంలో మద్యం దుకాణాలు, కొనుగోళ్లపై రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ఆదేశాలు జారీ చేసింది. డిసెంబర్ 31న మద్యం దుకాణాలను అర్థరాత్రి 12 గంటల వరకు తెరిచి ఉండొచ్చంది. ఇక బార్లు, రెస్టారెంట్లు అర్థరాత్రి 1 గంట వరకు తెరిచి ఉంచవచ్చని ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో న్యూఇయర్ ను లిక్కర్ పార్టీతో వెల్ కమ్ చెప్పేందుకు సిద్ధమయ్యారు మద్యం ప్రియులు.



**ఖమ్మం యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31:** వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ పరిధిలోనీ ప్రభుత్వ, ప్రైవేటు, యూనివర్సిటీ ఇంజనీరింగ్, నర్సింగ్ కళాశాలలు 2017-18 నుండి 2023-24 సంవత్సరాల వరకు పెండింగ్ లో ఉన్న ఉపకార వేతనాలకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను జనవరి 20లోగా అందజేయాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి తెలిపారు. కలెక్టరేట్ లో రెండవ అంతస్తులో ఉన్న జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో పెండింగ్ దరఖాస్తులను అందజేయాలని, ట్యూషన్ ఫీజులకు సంబంధించి చాలా అప్లికేషన్లు నో-ఫీజు అని ఈ-పాస్ వెబ్ సైట్లో చూపించడం జరుగుచున్నదనీ, కళాశాలల యాజమాన్యం వారు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లో, పియంయు సెంటర్ లో సంప్రదించి ఫీ-స్ట్రక్చర్ ను ఈ-పాస్ వెబ్ సైట్లో అప్డేట్ చేయించు కోవాలని, ఫీజు స్ట్రక్చర్ ను అప్డేట్ చేయని కళాశాలలకు ట్యూషన్ ఫీజు రాకపోతే సంబంధిత కళాశాలల యాజమాన్యం వారు పూర్తి బాధ్యత వహించాల్సి ఉ ంటుందని, అట్టి వారిపై శాఖాపరమైన చర్యల కోసం పై అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని జి. జ్యోతి ఆ తెలిపారు.

# హనుమాన్ టెంపుల్ ని దర్శించుకున్న తక్కళ్లపల్లి రవీందర్ రావు



**నర్సంపేట యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31:** ఖానాపురం మండలం వేపచెట్టు తండాలో 365 హైవే రోడ్డు పై ఉన్నటువంటి హనుమాన్ టెంపుల్ ని రోడ్డుకు అడ్డంగా ఉన్నందున పక్కనే పునర్ ప్రతిష్ట చేయడం జరిగిందని, నియోజక వర్గ కన్వీనర్, వరంగల్ డి సి సి ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్ రావు అన్నారు. ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాతూ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గారి ఆదేశానుసారం ఆంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అందులో భాగంగానే ఎమ్మెల్యే గారు చెప్పిన విధంగా దేవాలయం చుట్టూ ప్రహరీ గోడ, ఎండోమెంట్ కింద దేవాలయ నిర్మాణం నిర్మిస్తామని ఎమ్మెల్యే గారు మాట ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఆరు సంవత్సరాల నుండి గత పాలకుల నిర్లక్ష్యం వల్ల, పడవబడి ఉ ందన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ ఆఫీసర్ ను సన్మానించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31:** వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఏఎస్సై గా భాధ్యతలు నిర్వహిస్తూ.. ఉద్యోగ విరమణ పొందిన గౌస్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ శాఖ మన్ననలు పొందారని పోలీస్ కమిషనర్ కొనియాడారు. మీ విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్, ఆర్ ఐ కామరాజు, సురేష్, పోలీస్ అసోసియేషన్ జానీమియా పాల్గొన్నారు.

## ఉన్న కార్యకర్తల ఆశలు నెరవేరేనా ....???

## -సర్పంచ్ పదవికి ఎంత ఖర్చైనా తగ్గేదే లేదు....!!!



వెల్దుర్తి /నర్సాపూర్, యదార్ధ వాది, డిసెంబర్ 31: తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి సంవత్సర కాలం అయినా ఇప్పటివరకు సర్పంచ్ ఎన్నికలు జరగకపోవడంతో 2025 నూతన సంవత్సరంలో స్థానిక సర్పంచ్ స్థానిక ఎన్నికలు జరుగుతాయని ఉద్దేశంతో సర్పంచ్ అభ్యర్థులుగా నేనంటే నేనే బరిలో ఉంటానని పోటాపోటీగా రహస్యంగా ప్రచారాలు చేసుకుంటూ ఎంత ఖర్చైనా వెనుకాడే పరిస్థితులు లేదని పలు గ్రామ పంచాయతీలోని ప్రజా నాయకులు ఎవరికి వారే ప్రచారాలను ఆదిలోనే మొదలుపెట్టారు సర్పంచ్ పదవిని ఆశిస్తున్న అభ్యర్థులు తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు అయినా తొలి దశలో జరిగినటువంటి స్థానిక సర్పంచ్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అధిష్టాన మేరకు గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఫలానా అభ్యర్థిని నిర్ణయించి అతనికి ఓటు వేసి గెలిపించాలని అధిష్టాన మేరకు ఓటు వేసి గెలిపించుకున్నటువంటి సందర్భం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తొలి దశలో జరిగిందని బి.ఆర్.ఎస్ పరిపాలన ఐదు సంవత్సరాలు ముగించుకొని తెలంగాణ రాష్ట్రంలో రెండవసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రావడంతో తెలంగాణ రాష్ట్రంలో రెండవసారి స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికలు జరిగినటువంటి సందర్భంలో బిఆర్ఎస్ పార్టీ తరఫునుండి నేనంటే నేను సర్పంచ్ బరిలో ఉంటానని ఒకరికి ఒకరు బిఆర్ఎస్ పార్టీకి సంబంధించినటువంటి కార్యకర్తలు బీఆర్ఎస్ అధిష్టాన మేరకు బీఆర్ఎస్ కార్యకర్తలు వినకపోవడంతో స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికలలో నామినేషన్ వేసి గెలిచి వచ్చిన వారు తమ పార్టీలోకి ఆహ్వానిస్తామని బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం కార్యకర్తలకు తెలపడంతో బిఆర్ఎస్ పార్టీ నుండి పార్టీ టికెట్ ఇవ్వకుండా స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసి గెలిచిన సర్పంచ్ అభ్యర్థులు బీఆర్ఎస్ పార్టీలోనే మిగిలినం అయ్యారు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుకు పల్లెలు ఎంతో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పల్లెలే దేశానికి పట్టుకొమ్మలే అనే ఉద్దేశంతో తెలంగాణ లో ఉన్నటువంటి గ్రామాలను ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినటువంటి ద్వితీయ దశలో సర్పంచిగా గెలుపొందిన అభ్యర్థులు తమ గ్రామ అభివృద్ధి కోసం తమ ఆస్తులను సైతం అమ్ముకొని తాకట్టు పెట్టుకొని గ్రామ అభివృద్ధియే తమ ధ్యేయంగా పరిపాలించిన సర్పంచులకు వారు చేసినటువంటి అభివృద్ధి పనుల బిల్లులు రాకపోవడంతో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నటువంటి వైనం ఇక తెలంగాణ రాష్ట్రంలో మూడవసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్ర ప్రజలు విజయకేతనం పాడి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ జెండాను ఎగరవేశారు కాంగ్రెస్ పరిపాలన సజావుగా సంవత్సరం గడిచిన ఇప్పటివరకు స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికలు జరగకపోవడంతో తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలు వెనుకంజలో అభివృద్ధి కుంటుపడిందని సంవత్సరం కాలా అనంతరం గ్రామంలోని ఉన్నటువంటి గ్రామ కార్యదర్శిలకు గ్రామ అభివృద్ధి బాధ్యతలను వారికి ఇవ్వడంతో వారు వారికి ఉన్నటువంటి ఉద్యోగాన్ని చేసుకోవడమే కాకుండా గ్రామ లోని ఉన్నటువంటి సమస్యలను తీర్చుకుంటూ వారికి సరైన సమయాలలో జీతబత్యాలు రాకపోవడంతో గ్రామ కార్యదర్శులు కూడా వారికి ఉన్నటువంటి భూములను సైతం తాకట్టు పెట్టి తాము విధులు నిర్వహిస్తున్నటువంటి గ్రామాల కోసం సైతం సరియైన సమయాలలో నిధులు రాకపోవడంతో తమ సొంత నిధులతో గ్రామాల లో ఉన్నటువంటి సమస్యలను తీర్చడంతో వారు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్న వైనం గత సంవత్సరం నుండి నడుస్తున్న తథంగం నూతన సంవత్సరంలో సర్పంచ్ ఎన్నికలు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించాలని ప్రకటనలు చేయడంతో నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటు అయినా గ్రామాలలోని రాజకీయం అంటే తెలియని యువకులు నేనంటే నేనే సర్పంచ్ గా నామినేషన్ వేస్తాను ఏ పార్టీ తరఫునుండి టికెట్టు ఇవ్వకుండా స్వతంత్ర అభ్యర్థిగా తాను బడిలో ఉండి ఎంతైనా ఖర్చు పెట్టి సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందుతానని స్వార్థ రాజకీయ పరులు వారి యొక్క గ్రామాలను ప్రచారాలను ఉమ్మరంగా చేసుకుంటున్నారు నూతన సంవత్సరం సందర్భంగా సంక్రాంతికి ఎట్టకేలకు సర్పంచ్ ఎన్నికల నిర్ణయ సమయాన్ని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించనున్నది సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉండాలనుకుంటున్న అభ్యర్థులు ఇప్పటినుండి తమ ప్రచారాలను మొదలుపెట్టారని చెప్పుకోవచ్చు ఇక నూతన సంవత్సర తొలి రోజుల నుండి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి గ్రామాలలో స్థానిక సమస్త సర్పంచ్ ఎన్నికల సందడి మొదలవుతుందని పలువురు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు ఇక గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులు ఏ పార్టీ నుండి గెలుపొందిన కాంగ్రెస్ పార్టీలోకి వెళితేనే తమ గ్రామాలు అభివృద్ధి చెందుతాయని చెప్పుకోవచ్చు అని పలువురు అనుకుంటున్నారు.



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31 : మహిళలు కుట్టు శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా బిఆర్ఎస్ నాయకులు, పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 45 వ వార్డులో గండూరి జానకమ్మ రామస్వామి మెమోరియల్ వాటర్ ప్లాంట్ లో నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి మాట్లాడారు. లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి సహకారంతో గత సంవత్సరం పాటుగా సుమారుగా 200 మంది మహిళలకు కుట్టు శిక్షణ నేర్పి సర్టిఫికెట్లు అందజేయడం జరిగిందన్నారు. మహిళలు ఈ కుట్టు శిక్షణ ద్వారా సుమారుగా ప్రతి నెల 10 వేల రూపాయలు సంపాదించుకోవచ్చు అని తెలిపారు. ఒక్కో బ్యాచ్ కు 40 మంది చొప్పున 5 బ్యాచులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆసక్తిగల మహిళలు కుట్టు శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

# చదువు తో పాటు క్రీడలలో రాణించాలి

సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని స్ప్రెడ్ ఇండియా చైర్మన్ పటేల్ శ్రీధర్ రెడ్డి అన్నారు. ఇమాంపేట మోడల్ స్కూల్ నందు పాఠశాల విద్యార్థుల సౌకర్యం కోసం ఆటస్థలాన్ని ఆయన స్వంత ఖర్చులతో బాగు చేయించారు. ఆట స్థలంలో వున్న బండరాళ్లను తొలగించి విద్యార్థులకు గ్రౌండ్ ను ఏర్పాటు చేశారు. మంగళవారం మోడల్ స్కూల్ గ్రౌండ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రెండు క్రీడలను ఎంపిక చేసుకుని ప్రతిరోజూ ప్రాక్టీసు చేయాలని,వారు జిల్లా స్థాయి పోటీలలో విజయం సాధించాలని అన్నారు. పాఠశాలలో జిల్లా స్థాయి క్రీడా పోటీల నిర్వహణకు తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తో మాట్లాడి తనవంతు కృషి చేస్తానని అన్నారు. పాఠశాల అభివృద్ధి కి ఎల్లప్పుడూ తనవంతు సహాయసహకారాలు అందిస్తానని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తమకు నచ్చిన రంగంలో స్థిరపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సువెన్ ఫార్మా కంపనీ సహకారంతో విద్యార్థులకు క్రీడా వస్తువులు పంపిణీ చేశారు. కార్యక్రమం లో సువెన్ ఫార్మా ప్రతినిధులు సైదులు, జీవన్, ప్రిన్సిపాల్ రమేష్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంచం అంజయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజ సేవలో సేవలందించాలి

## జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్




సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31: పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఎస్సై గా విధులు నిర్వర్తిస్తున్న బల్నే కుశలవ పోలీసు డిపార్ట్మెంట్ నందు 40 సం.రాల 5 నెలల సుదీర్ఘకాలం సేవలు అందించడం గొప్ప విషయం అని, అభినందనీయం అని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. మంగళవారం ఎస్సై కుశలవ ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనేది ప్రతి ఉద్యోగికి సహజం అని అన్నారు. విధులు నిర్వహణలో ఉన్న తన అనుభవాన్ని కొత్తగా విధుల్లో చేసిన వారికి అవసరానికి అందించటానికి అందుబాటులో ఉండాలని కోరారు. ఈ ఉద్యోవిరమణ అనంతరము వారి కుటుంబ సభ్యుల అందరితో సుఖ సంతోషలతో గడపాలని అని, ప్రజా సేవలో పాల్గొనాలని తెలిపినారు. అధికారులు, తోటి ఉద్యోగులు, స్నేహితులు బంధువులు మాట్లాడుతూ విధులలో అంకితభావంతో, బాధ్యతతో పని చేసేవారనీ, కష్టపడే తత్వం కలవారని, అధికారులకు, క్రిందిస్తాయి సిబ్బందికి సలహాలు సూచనలు ఇస్తూ పోలీస్ శాఖలో విలువైన సేవలు అందించాలని కొనియాడారు. ఈ సందర్భంగా కుశలవ గారిని వారి కుటుంబ సభ్యుల, స్నేహితుల సమక్షంలో జిల్లా పోలీస్ కార్యలయంలో ఎస్పి గారు సన్మానించారు. అనంతరం కషలవ వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. రిటైర్డ్ కుశలవకు పుట్టినరోజు శుభాకంక్షలు తెలిపిన పోలీసు అధికారులు. ఉద్యోగవిరమణ రోజు తన పుట్టినరోజు కావడంతో కుశలవ గారితో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పి, అదనపు ఎస్పి లు, డిఎస్పీ లు, పోలీసు సిబ్బంది. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన ఎస్సై కుశలవ మాట్లాడుతూ తోటి ఉద్యోగుల, ఉన్నతాధికారుల సహకారంతో, కుటుంబ సభ్యులు, స్నేహితుల సహకారంతో విలువైన పోలీస్ సేవలను అందించానని బావోద్యోగానికి గుర్తెయ్యారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ అదనపు ఎస్పి నాగేశ్వరరావు, సూర్యాపేట డివిజన్ డీఎస్పీ రవి, ఎ ఆర్ డిఎస్పీ నరసింహ చారి, ఏవో మంజు భార్గవి, సి ఐ లు రాజశేఖర్, వీర రాఘవులు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ హరిబాబు, పోలీసు సంక్షేమ సంఘం సెక్రెటరీ వెంకన్న, రిటైర్డ్ పోలీస్ అధికారుల సంఘం వారు కృష్ణారెడ్డి, రంగా రెడ్డి, అబ్దుల్లా, గాలి శ్రీను, కుటుంభం సభ్యులు పాల్గొన్నారు.

# సుధాబ్యాంకు కు ఐ ఎస్ వో సర్టిఫికెట్

## -అత్యుత్తమ ప్రమాణాల పనితీరుకు సుధాబ్యాంకుకు ఐ ఎస్ వో సర్టిఫికెషన్



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31: ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆరుశాఖలు కలిగి ఉండి, 25 సంవత్సరములో అడుగుపెట్టిన సుధాబ్యాంకు ఐ ఎస్ వో సర్టిఫికెట్ సాధించింది. మంగళవారం బ్యాంకులో జరిగిన కార్యక్రమంలో హైమ్ అంతర్జాతీయ సర్టిఫికెషన్ సంస్థ ప్రాంతీయ డైరెక్టర్ ఆలపాటి శివయ్య వారి కంపెనీ తరపున ఈ సర్టిఫికెట్ ను చైర్మన్ మిలా మహదేవ్, మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ కు అందచేశారు. ఈసందర్భముగా హైమ్ కంపెనీ శివయ్య మాట్లాడుతూ బ్యాంకు యం.డి. సిబ్బంది, పాలకవర్గము యొక్క పనితీరు రిజర్వు బ్యాంకు నిబంధనలకు అనుగుణంగా అన్ని పాలసీలను పాటిస్తున్న సుధాబ్యాంకు ను నిశితంగా పరిశిలించి ఈసర్టిఫికెట్ ఇస్తున్నట్లు తెలిపారు. ఈసర్టిఫికెట్ అత్యుత్తమ సాంకేతికత, సృజనాత్మకత, నవ్యత కలిగి ఉన్న శాస్త్రపరిశోదన, ఫార్మ, హస్పిటల్స్ సేవారంగాల వారికి ఇస్తామని తెలియచేశారు. ఈ సందర్భముగా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టరు పెద్దిరెడ్డి గణేష్ మాట్లాడుతూ సిల్వర్ జూబ్లీ వేడుకలు, నూతన సంవత్సర వేడుకలతో పాటుగా ఐ ఎస్ వో సర్టిఫికెట్ ఈ రోజే రావడం అందరికీ ఆనందంగానూ, గర్వంగానూ ఉందని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా తమ బ్యాంకు ఎన్నో సేవలు అందిస్తూ క్రమశిక్షణతో నిర్విరామంగా ముందుకు సాగుతుందన్నారు. ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి మార్పు చేర్పులు చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని అన్నారు. 25 సంవత్సరాల కాలంలో ఎన్నో కోపరేటివ్ బ్యాంకులు వచ్చాయని కొన్ని దివాలా తీసిన సంఘటనలు ఉండగా తమ బ్యాంకు పాతికేండ్ల ప్రస్థానంలో మరో మైలు రాయిని సాధించిందన్నారు. సుధా బ్యాంకు ఐఎస్ఓ సర్టిఫికెట్ సాధించేందుకు సహకరించిన బ్యాంకు ఖాతాదారులకు, అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బ్యాంకు చైర్మన్ మిలా మహదేవ్ నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పోనుగోటి నిర్మల, డైరెక్టర్లు బోనగిరి భాస్కరు, శంకర్లాల్, ఏపూరు శ్రవణ్ కుమార్, కక్కిరేణి చంద్రశేఖర్, బాణావత్ సుజాత, డా. మిలా సందీప్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా, వస్త్ర వ్యాపారి గండూరి శంకర్, రైస్ మిల్లర్స్ ప్రెసిడెంట్ బోనాల రవీందర్, గాలి శ్రీనివాసు నాయుడు, పిట్టల వెంకన్న, బోలిశెట్టి మధు, గండూరి రవేష్, పెద్దిరెడ్డి చంద్రశేఖర్, పెద్దిరెడ్డి కృష్ణ, గుండా రమేష్, ప్రొఫెసర్ విద్యాసాగర్, తోట శ్యామ్ ప్రసాద్, బ్యాంకు మేనేజర్లు రవీందర్ రెడ్డి, సైదులు, మాధవి, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇక చరిత్రలోకి జారుకున్న 2024

## కొత్త అడుగుల్లోకి ప్రవేశించిన ప్రపంచం
## నూతన సంవత్సరంలోకి తొలిగా కిరిబాటి దీవులు
## తరవాత క్రమంలో న్యూజిలాండ్ ప్రవేశం

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్31: ప్రపంచ దేశాలకు కొత్త అధినేతలను తీసుకొచ్చిన 2024 ఇక చరిత్రగా మిగలనుంది.అది అందించిన జ్ఞాపకాలను మదిలో పదిలం చేసుకొని.. కొత్త అడుగులు వేయడానికి ప్రపంచం సిద్ధం అవుతోంది. అయితే మనకంటే ముందే కొన్ని దేశాలు కొత్త ఏడాదిని ఆహ్వానించాయి. పసిఫిక్ మహా సముద్రంలోని కిరిబాటి దీవుల్లోని ప్రజలు అందరికంటే ముందే నూతన సంవత్సరాన్ని స్వాగతించారు. తర్వాత న్యూజిలాండ్‌కు చెందిన చాతమ్ ఐలాండ్స్ 2025లోకి ప్రవేశించింది. న్యూజిలాండ్ వాసులు కూడా 2025లోకి అడుగుపెట్టారు. భారత్‌లో కాలమానం ప్రకారం సాయంత్రం 4.30 గంటలకు ఆ దేశం కొత్త ఏడాదిని స్వాగతించింది. ఆనందోత్సాహాల మధ్య కివీస్ ప్రజలు నూతన సంవత్సరాన్ని ఆహ్వానించేందుకు సిద్ధమయ్యారు. ఆక్లాండ్ స్కై టవర్ వద్ద న్యూఇయర్ వేడుకలు అట్టహాసంగా మొదలు అయ్యాయి. ఆస్ట్రేలియాలో మనకంటే అయిదున్నర గంటల ముందు నూతన సంవత్సరం మొదలవుతుంది. ఇక సూర్యుడు ఉదయించే దేశంగా పేరున్న జపాన్ కూడా మూడున్నర గంటల ముందే 2025లోకి అడుగుపెడుతుంది. ఇదే సమయానికి దక్షిణ కొరియా, ఉత్తరకొరియా దేశాలు కూడా కొత్త ఏడాదిలోకి ప్రవేశిస్తాయి. భారత్ పొరుగు దేశాలైన భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్ మనకంటే 30 నిమిషాల ముందు కొత్త సంవత్సరంలోకి వెళ్తాయి. సమోవాలో నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమైన ఎనిమిదిన్నర గంటలకు మనం 2025లోకి అడుగుపెడతాం. అదే సమయానికి భారత్‌తో పాటు శ్రీలంకలోనూ జనవరి ఒకటి వస్తుంది. ఇక మన తర్వాత సుమారు నాలుగున్నర గంటలకు అత్యధికంగా 43 దేశాలు ఒకేసారి కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతాయి. వాటిలో జర్మనీ, నార్వే, ఫ్రాన్స్, ఇటలీ లాంటి ఐరోపా దేశాలతో పాటు కాంగో, అంగోలా, కామెరూన్ లాంటి ఆఫ్రికా దేశాలు ఉన్నాయి. భారత్ తర్వాత అయిదున్నర గంటలకు




ఇంగ్లండ్‌లో న్యూఇయర్ మొదలవుతుంది. మనకు జనవరి 1 ఉదయం 10.30 గంటలు అయినప్పుడు అమెరికాలోని న్యూయార్క్ కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతుంది. ఇక కొత్త సంవత్సరం ఆఖరుగా వచ్చే భూభాగాలు అమెరికా పరిధిలోని బేకర్, హోవార్డ్ దీవులు. అయితే ఇక్కడ జనావాసాలు లేకపోవడంతో అమెరికన్ సమోవాను చివరిదిగా పరిగణిస్తారు. రష్యాలో నూతన సంవత్సర వేడుకలను రెండుసార్లు జరుపుకొంటారు. ఆయా దేశాల క్యాలెండర్ల ప్రకారం అక్కడ న్యూఇయర్ వేడుకలు జరుగుతాయి.

# ఐఆర్‌సీటీ మళ్లీ డౌన్

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31 : ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజమ్ కార్పొరేషన్ వెబ్‌సైట్ మరోసారి డౌనయ్యింది. మంగళవారం ఉదయం ఆశ్చర్యకరంగా తత్కాల్ టికెట్ బుకింగ్ సమయంలోనే వెబ్‌సైట్ మొరాయించింది. దాంతో యూజర్లు తీవ్ర ఇబ్బందిపడ్డారు. ప్రస్తుతం వెబ్‌సైట్‌ను సరిదిద్దే పనులు కొనసాగుతున్నాయని, అందువల్ల కొంతసేపు టికెట్ బుకింగ్‌లు, కాన్సిలేషన్‌లు చేయడం వీలుపడదని ప్రకటించారు. కాగా, ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ డౌన్ అవడం ఈ నెలలో ఇదే తొలిసారి కాదు. ఇప్పటికే రెండు సార్లు ఈ సమస్య వచ్చింది. తాజాగా మూడోసారి సమస్య తలెత్తింది. డిసెంబర్ 26న ఏకంగా గంటన్నర పాటు బుకింగ్స్ నిలిచిపోయాయి. అంతకు ముందు డిసెంబర్ 9న కూడా వెబ్‌సైట్ రెండు గంటలపాటు సతాయించింది. ఇప్పుడు న్యూ ఇయర్ సందర్భంగా టూర్ ప్లాన్ చేసుకున్నవాళ్లు టికెట్ బుక్ చేసుకుందామంటే సమస్య తలెత్తింది. వెబ్‌సైట్ ట్రాకర్ డౌన్ డిటెక్టర్ ప్రకారం దాదాపు 47 శాతం మందికి వెబ్‌సైట్ యాక్సెస్ కాలేదు. 42 శాతం మందికి యాప్ ఓపెన్ కాలేదు. 10 శాతం మంది టికెట్ బుకింగ్ చేసుకోలేకపోయారు. ఉదయం 10 గంటల నుంచి యూజర్లు పలు సమస్యలు ఎదుర్కొన్నారు.

వసూళ్లకు సంబంధించి ప్రభుత్వం చాలా జాగ్రత్తలు తీసుకుంటుంది. వీటిని వసూలు చేసేందుకు ప్రత్యేక నెట్ వర్క్ ఉంటుంది. తిండి దగ్గర్నుంచి రోడ్డు మీద నడవడం వరకు ప్రభుత్వానికి పన్నులు చెల్లించాల్సిందే. మద్యం సేవిస్తున్నప్పుడు కూడా తాగినందుకు పన్ను చెల్లించాలి. అవును, ప్రభుత్వాలు ఎక్సైజ్ పన్ను పేరుతో మద్యం అమ్మకాలపై పన్ను వసూలు చేస్తాయి. ఏ రాష్ట్ర ఆదాయంలోనైనా ఎక్కువ భాగం మద్యం అమ్మకాల ద్వారానే వస్తోందంటే ఆశ్చర్యపోక తప్పదు. మద్య నిషేధం వంటి నిర్ణయం తీసుకునే ముందు ఏ ప్రభుత్వమైనా 100 సార్లు ఆలోచించడానికి కారణం ఇదే. వాస్తవానికి రాష్ట్రానికి వచ్చే ఆదాయంలో 15 నుంచి 30 శాతం మద్యం విక్రయాల ద్వారానే వస్తోంది.దేశంలోని కొన్ని రాష్ట్రాలు మినహా చాలా రాష్ట్రాలు మద్యం అమ్మకాలపై భారీగా పన్నులు వసూలు చేసి ఖజానా నింపుకుంటున్నాయి. మద్యంపై పన్ను ఎంతో తెలుసా? 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఉత్తరప్రదేశ్ ఎక్సైజ్ సుంకం ద్వారా రూ. 41,250 కోట్ల ఆదాయాన్ని సేకరించింది.మద్యం అమ్మకంపై విధించే ఎక్సైజ్ సుంకం ద్వారా వచ్చే భారీ ఆదాయం గురించి మీరు ఖచ్చితంగా తెలుసుకోవాలి, ఒక వ్యక్తి మద్యం బాటిల్ కొంటే ప్రభుత్వానికి ఎంత డబ్బు వస్తుంది? అటువంటి సందర్భాలలో, ప్రతి రాష్ట్ర ప్రభుత్వం వేర్వేరు పన్నులను వసూలు చేస్తుంది. అందుకే కొన్ని రాష్ట్రాల్లో అదే మద్యం ఖరీదుగా ఉంటుంది, కొన్ని రాష్ట్రాల్లో తక్కువ ధరకే లభిస్తోంది. ఎక్సైజ్ సుంకం కాకుండా, మద్యంపై ప్రత్యేక సెస్, రవాణా రుసుము, లేబుల్, రిజిస్ట్రేషన్ మొదలైన ఛార్జీలు ఉన్నాయి. ఒక వ్యక్తి రూ. 1000 విలువైన మద్యం బాటిల్‌ను కొనుగోలు చేశాడనుకుందాం.. అందులో 35 నుండి 50 శాతం వరకు పన్ను కింద చెల్లించాల్సి ఉంటుంది. అంటే రూ.1000 విలువైన మద్యం బాటిల్ కొంటే రూ.350 నుంచి రూ.500 ప్రభుత్వ ఖజానాకు చేరుతుంది.

తగ్గించడంలో సహాయం చేస్తుంది. శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వీటిలోని విటమిన్ సి కొల్లాజెన్ ను ఉత్పత్తి చేస్తుంది. జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయం చేస్తుంది. ఈ స్ట్రాబెర్రీ లోని విటమిన్లు క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను కూడా నివారిస్తాయి అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఇక ఇందులోని పీచు పదార్థం శరీరంలోని కొవ్వును కరిగిస్తుంది. తద్వారా బరువును అదుపులో ఉంచుకోవచ్చు. ఇందులో యాంటీ-ఆక్సిడెంట్లు కూడా మెండుగానే ఉంటాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా ఒక వరం ఈ పండు. షుగర్‌ని నియంత్రిస్తుంది. పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో కూడా సహాయం చేస్తుంది. శరీరం నుంచి మలినాలను తొలగిస్తుంది. బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది. స్ట్రాబెర్రీలను క్రమం తప్పకుండా తింటే రక్తపోటు, గుండె ఆరోగ్యం, స్ట్రోక్ వంటి సమస్యల నుంచి దూరంగా ఉండవచ్చు. ఇక గర్భిణీ స్త్రీలకు మంచి పండు.స్ట్రాబెర్రీలతో ఫేస్ ప్యాక్ కూడా తయారు చేసుకోవచ్చు. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఒత్తిడి, నల్లటి వలయాలు, మచ్చలను తొలగించడంలో కూడా తోడ్పడుతుంది. స్ట్రాబెర్రీలో విటమిన్ సి, కేలరీలు, ఫైబర్, పొటాషియం, ఫైబర్ కంటెంట్, ఖనిజాలు, విటమిన్లు సమృద్ధిగా లభిస్తాయి. అలాగే ఇది వృద్ధాప్య ఛాయలు రానివ్వదు. చాలా ఆలస్యంగా వచ్చేలా చేస్తుంది. ఇక దీర్ఘకాలం యవ్వనంగా కనిపిస్తారు.. స్ట్రాబెర్రీ లో షుగర్ శాతం తక్కువగా ఉంటుంది. దీంతో మధుమేహ వ్యాధిగ్రస్తులు ఎలాంటి టెన్షన్ లేకుండా తినవచ్చు. ఇక ఈ స్ట్రాబెర్రీస్‌తో జ్ఞాపక శక్తి పెరుగుతుంది అంటున్నారు ఆరోగ్య నిపుణులు. స్ట్రాబెర్రీలను మీ డైట్ లో చేర్చుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఎందుకంటే ఇందులో పాలిఫైనల్స్ యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థతో పాటు మీ శరీర పనితీరు మెరుగుపరచడంలో సహాయం చేస్తాయి. బ్లడ్ ప్రెషర్ ను కంట్రోల్ లో ఉంచుతుంది. దీంతో మంచి గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది.

# విభిన్నంగా హనుమజ్జయంతి

## తమిళనాట వింత సంస్కృతి



చెన్నై, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్31 : హిందువులు జరుపుకునే పండగలలో హనుమాన్ జయంతి ఒకటి. అయితే ఈ హనుమాన్ జయంతిని ఒకొక్క రాష్ట్రంలో ఒకోక్క సారి జరుపుకుంటారు. తాజాగా తమిళనాడులోని ప్రముఖ నమక్కల్ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇక్కడ ఆంజనేయ స్వామి విగ్రహం 18 అడుగుల పొడవుతో దేశంలోనే పొడవైన హనుమాన్ విగ్రహాలలో ఒకటిగా ప్రసిద్ధిగాంచింది. ఈ భారీ హనుమాన్ విగ్రహం ఏక శిలా విగ్రహం. ఇది 5వ శతాబ్దం నాటిదని నమ్మకం. ఈ ఆలయాన్ని ద్రావిడ శైలిలో పాండ్య పాలకులు నిర్మించారు. ఆలయ గర్భాలయానికి పైకప్పు ఉండదు. ఆంజనేయుడు తన నడుములో ఖడ్గాన్ని ధరించి సాలిగ్రామంతో చేసిన మాల చేతపట్టుకుని భక్తులకు దర్శనం ఇస్తాడు. దక్షిణ భారతదేశంలో హనుమంతుడి ఆలయాల్లో వడమాల నైవేద్యం ప్రసిద్ధి చెందింది. అయితే ఇలా వడలను స్వామికి నైవేద్యంగా సమర్పించడం వెనుక పురాణ కథ ఉంది. హనుమంతుడు చిన్నతనంలో.. బాల భానుడి చూసి.. అది తినే వస్తువుగా భావించి ఇష్టపడి.. సూర్యుడిని పట్టుకోవడానికి ఆకాశంలో ఎగురుతూ వెళ్తున్నాడు. అదే సమయంలో రాహు గ్రహం.. గ్రహణం కోసం సూర్యుడిని పట్టుకోవడానికి వస్తున్నాడు. ఇరువు ఒకే సమయంలో సూర్యుడి వైపు పయనించడం మొదలు పెట్టినా.. ఈ రేసులో, హనుమంతుడు, వాయు నందనుడు సులభంగా గెలిచాడు. బాల హనుమంతుని శౌర్యం చూసిన రాహువు హనుమంతుడిని మెచ్చుకున్నాడు. అంతేకాదు హనుమంతుడికి ఒక వరం ఇచ్చాడు. హనుమంతుడిని పూజించే వారు మినప పప్పుతో చేసిన ఆహారాన్ని నైవేద్యంగా సమర్పిస్తే రాహు దోషం నుంచి ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నాడు. అయితే అలా సమర్పించే మినప పప్పు ప్రసాదం ఎలా ఉండాలో కూడా వివరించాడు. అందుకనే హనుమాన్ ఆలయాల్లో వడమాలలను భక్తులు సమర్పిస్తారు. అయితే ఈ వడమాలలోని వడల సంఖ్యకు నియమాలు లేవు.వాయుపుత్రుడి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేకంగా అలంకరించారు. భారీ వడమాలను స్వామివారికి సమర్పించారు. మిళనాడులోని సేలం సమీపంలోని నమక్కల్ లో ఉన్న హనుమంతుడి ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారు జామున ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలను నిర్వహించి స్వామివారికి భారీ వడ మాలను సమర్పిమ్చారు. హనుమాన్ జయంతి వేడుకల నేపథ్యంలో మూల విరాట్ ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణాన్ని వివిధ రకాల పువ్వులతో అలంకరించారు. స్వామివారిని భారీ సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఇక్కడ ఉన్న ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాలను ప్రతి ఏడాది మార్గశిర నెల తొలి నక్షత్రం రోజున నిర్వహిస్తారు. వేకువజామున 18 అడుగుల పొడవున్న స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేయడంతో పాటు 1,00,008 వడల తో తయారు చేసిన మాలను అలంకరించారు. విశేష పూజల అనంతరం కర్పూర హారతినిచ్చారు. మధ్యాహ్నం కొబ్బరి నూనె, పాలు, పెరుగు, చందనం, శనగ పిండి, పంచామృతంతో అభిషేకం చేశారు. సాయంత్రం 4 గంటలకు ఆంజనేయ స్వామికి ముత్తంగి అలంకరణ చేశారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

## మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31: యువత మత్తు పదార్థాలను వీడి మంచి భవిష్యత్తు దిశగా ముందుకు సాగాలని కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాసరావు, కేపీహెచ్బీ సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు. స్వచ్ఛ భారత్ అభియాన్ లో భాగంగా చైర్మన్ మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో నిర్వహించిన మత్తు పదార్థాల నిర్మూలన ర్యాలీలో భాగంగా సే నోటు డ్రగ్స్ ర్యాలీలో పాల్గొని యువతకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు బానిసగా మారి ఎంతోమంది యువత చెడిపోతున్నారని వాటి నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ప్రజలందరూ కృషి చేయాలని సూచించారు. ప్రతి సంవత్సరం స్వచ్ఛ భారత్ అభియాన్ లో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఈ నేపథ్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఈ ర్యాలీని చేపట్టామన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని వారు దేశాన్ని మార్చే దిశగా ముందుకు వెళ్లాలి కానీ కొంతమంది చెడు వ్యసనాలకు బానిసగా అవుతున్నారని అలాంటివారు ఎవరైనా ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1908 హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని వారికి కౌన్సిలింగ్ కూడా ఇచ్చేందుకు తమ సిద్ధంగా ఉన్నామని అన్నారు.

# అవినీతి అధికారులపై పంజా....

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31: 2024లో ఎసిబి పంజా విసిరింది. ప్రధానంగా ప్రభుత్వ అధికారుల అవినీతిపై దృష్టి సారించింది. ప్రభుత్వంలోని ప్రధాన శాఖలపై దృష్టి సారించింది. అందుకనుగుణంగా రాష్ట్రంలోని వివిధ శాఖల్లో పని చేస్తున్న అధికారులపై అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) చర్యలు తీసుకుంది. 170 మంది ప్రభుత్వ అధికారులు దుష్ప్రవర్తన, లంచం తీసుకుంటూ ఎసిబికి అడ్డంగా దొరికిపోయారు. ఈ ఏడాది రాష్ట్రంలో అవినీతిపై ఎసిబి ఛేదించిన కేసుల వివరాలు, సమాచారాన్ని తాజాగా పంచుకుంది.అవినీతిలో రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, స్టాంపులు అండ్ రిజిస్ట్రేషన్ శాఖలు అగ్రస్థానంలో ఉన్నట్లు వెల్లడించింది. పోలీసు శాఖలో కానిస్టేబుల్ నుంచి డిఎస్పీ వరకు 31 మంది లంచం తీసుకుంటూ పట్టుబడగా, రెవెన్యూ శాఖలో 19 మంది అధికారులు, రిజిస్ట్రేషన్ శాఖలో 13 మంది అధికారులు, మరో ప్రధాన శాఖగా పేర్కొనే పంచాయత్ రాజ్ శాఖలో 24 మంది అధికారులు ఎసిబి వలకు చిక్కిన వారిలో ఉన్నారు. ఇక, ప్రధాన కేసుల విషయానికొస్తే..కుషాయిగూడకు చెందిన పోలీసు ఇన్‌స్పెక్టర్, సబ్-ఇన్‌స్పెక్టర్ ఓ కేసును క్లోజ్ చేసేందుకు రూ. 3 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. అలాగే హైదరాబాద్ సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ రూ.15 లక్షలు లంచం డిమాండ్ చేశాడు. రూ. 3 లక్షలు అడ్వాన్స్ తీసుకుంటూ ఎసిబి అధికారులు చేతికి చిక్కాడు. అప్పటికే రూ. 5 లక్షలు తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు.సంగారెడ్డి ఇన్‌స్పెక్టర్ ఓ కేసులో రూ.1.5 కోట్లు డిమాండ్ చేశాడు. ముందుగా రూ. 5 లక్షలు పుచ్చుకుంటుండగా అడ్డంగా దొరికి పోయాడు. ఇక ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల విషయానికొస్తే? హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణపై ఎసిబి చర్యలు తీసుకుంది. అతని వద్ద 214 ఎకరాల భూమి, 29 ప్లాట్లు, బ్రాండెడ్ వాచ్‌లు, ఐఫోన్‌లు వంటి విలాసవంతమైన వస్తువులతో సహా రూ. 250 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించింది. నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వద్ద రూ.100 కోట్ల విలువైన ఆస్తులను కనుగొన్నారు. హైదరాబాద్ సిసిఎస్ ఎసిపి వద్ద రూ. 3.95 కోట్ల విలువైన అక్రమ ఆస్తులు ఉన్నట్లు గుర్తించి, చర్యలు తీసుకుంది. అదే విధంగా శామీర్‌పేట తహశీల్దార్ రూ. 20 లక్షలు లంచం డిమాండ్ చేసి రూ.10 లక్షలు నగదు తీసుకుంటూ పట్టుబడ్డాడు. ఇదిలా ఉండగా ఈ ఏడాది ఎసిబి నిందితులుగా తేల్చిన 170 మంది ప్రభుత్వ అధికారుల్లో 12మందినిదోషులుగాకోర్టు నిర్ధారించిం ది. వారికి 1-4 సంవత్సరాల వరకు జైలు శిక్షలు విధించింది.

# నూతనోత్సాహం వర్ధిల్లాలి చిత్రావిష్కరణ




## -సుప్రసిద్ధ చిత్రకారులు రుస్తుం

సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31: 2025 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నేడు మంగళవారం రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో, నూతనోత్సాహం వర్ధిల్లాలి,ఇండియన్ యూనిటీ,చిత్రాలనుఅంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం లాంఛనంగా ఆవిష్కరించారు. మాట్లాడుతూ ముందుగా అందరికి కొత్త యాడాది శుభాకాంక్షలు తెలియజేస్తూ 1.1.2025 నూతన సంవత్సరం బీదల బాధలు, నిరుద్యోగ సమస్యలను పారద్రోలి, యుతరం కొంగ్రొత్త నైపుణ్యాల తో ప్రపంచ నలుమూలలా ఐక్యత శాంతి అభివృద్ధి జీవనోపాది లో దూసుకుపోవాలని, 'ఇండియన్ యూనిటీ' భిన్నత్వంలో ఏకత్వం, మన సంస్కృతి వారసత్వం, మనఅందరి ఐకమత్యమే భారతజాతికి మహాబలం, ప్రపంచ దేశాలకు స్ఫూర్తి దాయకం. నూతన సంవత్సరం భారతదేశం లో జరుగుతున్న చెడు పరిణామాలను అధిగమించి, అందరి హృదయాలలో సంతోషాల మురిపాలు నింపాలని శాంతిభద్రతలు సహజీవనం ఐక్యత వెల్లివిరియాలని నూతనోత్సవాల తెలంగాణ ప్రపంచానికి మార్గదర్శనం కావాలని మానవతా చిత్రకారులు రుస్తుం ఆకాక్షించారు. ఆర్ ఎ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, అసిస్టెంట్ ప్రొఫెసర్ రూబీనారుస్తుం, మొహ్మద్ సాధిక్, నైరూప్య చిత్రకారుడు నహీంరుస్తుం, ఎండి రహీం, తదితరులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు ప్రతి ఒక్కరికి తెలియజేశారు.

# తిండి తిప్పలు



దేశంలో ఆహార పదార్థాల ధరలు ఠారెత్తిస్తున్నాయని కేంద్ర గణాంకశాఖ తాజాగా విడుదల చేసిన 'కుటుంబ వినియోగ వ్యయం-2023-24' నివేదిక స్పష్టం చేసింది. కొత్త గృహ వినియోగ సర్వే డేటా అంతకు ముందు సంవత్సరం కంటే ఆహార పదార్థాలపై వ్యయం పెరిగిందని వెల్లడించింది. ఈ సర్వే గతేడాదికి సంబంధించినది. ఈ సంవత్సరం డేటా కనుక వస్తే ధరల వికటాట్టహాసం మరింత ఆవిష్కృతం అవుతుంది. 2023-24లో కుటుంబ నెలవారీ ఖర్చుల్లో గ్రామీణులు ఆహారం కోసం చేసిన ఖర్చు 47.04 శాతం కాగా అంతకు ముందు సంవత్సరం ఆ వ్యయం 46.40 శాతంగా ఉంది. నిరుడు పట్టణ వాసుల్లో ఆహారం కోసం చేసిన ఖర్చు 39.68 శాతం కాగా మునుపటి ఏడాది అది 39.17 శాతం. కుటుంబాల ఆహార ఖర్చు అంతకంతకూ పెరగడమంటే దానర్థం నిత్యావసరాలైన బియ్యం, ఉప్పు, పప్పు, చక్కెర, వంట నూనె, కూరగాయల ధరలు పెరుగుతున్నాయనే. ధరల పెరుగుదల ఆహార ద్రవ్యోల్బణం పెరుగుదల తీవ్రతను సూచిస్తోంది. ఆహారంపై ఖర్చు గడచిన పన్నెండేళ్లల్లో, సంవత్సర సంవత్సరానికీ పెరుగుదల రేటు అంత పెద్దది కానప్పటికీ, మునుపటి సంవత్సరంనాటి ద్రవ్యోల్బణం పెరుగుదల రేటుతో పోల్చితే గృహ వినియోగ అంశాలను ప్రభావితం చేశాయని నివేదిక తెలుపుతోంది. ఏ గణాంకాలను ఏ రకంగా విశ్లేషించినా వాస్తవంలో జనసామాన్యానికి ధరలు మంట పుట్టిస్తున్నాయని, వారు ఆహారం కోసం చేసే ఖర్చు పెరుగుతోందన్నది వాస్తవ చిత్రం. ద్రవ్యోల్బణాన్ని అదుపులోనే ఉంచామని చెబుతున్న మోడీ ప్రభుత్వం ఆహార ద్రవ్యోల్బణం పెరుగుదలపై నాలుక మడత పెడుతోంది. మరో వైపు నిత్యావసరాల ధరల అదుపునకు ఆహార పదార్థాల నిల్వలపై పరిమితులు, ఎగుమతులపై నిషేధం, ఎక్స్‌పోర్టులపై సుంకాల పెంపు వంటి కాయకల్ప చర్యలతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తోంది. ఆ చర్యలు ధరల పెరుగుదలను స్వల్పంగా కూడా కట్టడి చేయలేకపోతున్నాయని పూట గడవటం కష్టంగా పరిణమించిన ప్రజల దైనందన జీవనం తెలియజేస్తోంది. ఆహార ద్రవ్యోల్బణం పెరగడానికి మరొక ముఖ్య కారణం వ్యవసాయ సంక్షోభం, వాతావరణ మార్పులు. ప్రభుత్వ విధానాలు వ్యవసాయ రంగాన్ని బలిపీఠం మీదికి ఎక్కించగా, కరువులు, తుపాన్లు, ఇతర విపత్తులు సాగును ఛిన్నాభిన్నం చేస్తున్నాయి. పోషకాహార లోపం వలన చిన్నారుల్లో, మహిళల్లో ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలు రోజూ చర్చించుకుంటున్నవే. ప్రపంచ ఆకలి సూచిలో భారత దేశం స్థానం ఎక్కడో చిట్ట చివరన కునారిల్లుతోంది. కొన్నేళ్లుగా మన స్థానంలో ఎలాంటి మార్పు లేదు. 2030 నాటికి ఆకలి లేని ప్రపంచాన్ని సాధించాలని ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన లక్ష్యం సమీప భవిష్యత్తులో నెరవేరే జాడ కనిపించట్లేదు. ఈ పరిస్థితుల్లో ఆహార వస్తువుల ధరల పెరుగుదల, ప్రమాదకర స్థాయికి ఆహార ద్రవ్యోల్బణం ప్రజలను ఇంకా ఆహారాన్ని దూరం చేస్తుంది. అధిక ఆహార ద్రవ్యోల్బణం అధిక రిటైల్ ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వడ్డీ రేట్లు తగ్గించకుండా అడ్డుకునేలా చేస్తుంది. వడ్డీ రేట్ల తగ్గింపునకు ఆహార ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకోరాదన్న డిమాండ్ ప్రముఖంగా ముందుకొస్తోంది. ప్రస్తుతానికి దానిపై ఆర్‌బిఐ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కానీ భవిష్యత్తులో ఆ దిశగా ఆర్‌బిఐ అడుగులు పడవచ్చన్నది ఆర్థిక విశ్లేషకుల అభిప్రాయం. ప్రాతిపదిక సంవత్సరాలను మార్చినా, మరే జిమ్మిక్కు చేసినా ద్రవ్యోల్బణం తగ్గినట్టు చూపించవచ్చునేమో కానీ ఆహార ద్రవ్యోల్బణం సవాల్ అలాగే ఉంటుంది. నయా-ఉదారవాద విధానాలే అందుకు కారణం. ప్రభుత్వ ఖర్చు పెరిగితే ప్రజల ఉపాధి, ఆదాయాలు, సంక్షేమం మెరుగవుతాయి. ఆ ప్రభావం ద్రవ్యోల్బణాన్ని, ఆహార ద్రవ్యోల్బణం తగ్గించవచ్చునేమో కానీ నయా-ఉదారవాద విధానాలను విడనాడటం కాదు, వాటిని మరింత వేగంగా అమలు చేయసిద్ధమైంది కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వం. కాబట్టి ప్రజలు ధరల పెరుగుదలను, ఆ విధానాలను వ్యతిరేకించడమే మార్గం.

# గంజాయి సేవిస్తున్న యువకులు అరెస్ట్..

తొర్రూరు, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31: గంజాయి సేవిస్తున్న కొంత మంది యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటన,మహబూబాబాద్ జిల్లా,తొర్రూర్ లో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పట్టణ శివారులో పక్కా సమాచారంతో దాడి చేసిన పోలీసులు యువకులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ తరలించారు.ఈ ఘటనపై పోలీసులు విచారణను ప్రారంభించారు. గంజాయి ఎక్కడి నుంచి వచ్చింది,ఎవరు సరఫరా చేస్తున్నారు, వారి వద్ద ఎంత మొత్తంలో గంజాయి ఉందనే విషయాలపై దృష్టి సారించారు. ఎస్సై ఉపేందర్ ఈ విషయంపై స్పందిస్తూ,పక్కా సమాచారం మేరకు కొందరిని అదుపులోకి తీసుకున్నామని, వారి వద్ద నుంచి పూర్తి వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు. విచారణ పూర్తయిన తర్వాత కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. గంజాయి సరఫరా నెట్వర్క్‌పై పోలీసులు దృష్టి సాధిస్తున్నారు.



నిజామాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31: పీఎం కిసాన్ పేరిట కేంద్ర ప్రభుత్వం ఏడాది రూ.6 వేలు రైతన్నలకు పెట్టుబడి సాయం అందిస్తుంది. మూడు విడతల్లో రూ.2 వేలు చొప్పున రూ.6 వేలు రైతుల ఖాతాల్లో జమ చేస్తుంది. పీఎం కిసాన్ నిధులు కలిగి ఏటా రూ.20 వేలు అని ఏపీలో, రూ.15 వేలు అని తెలంగాణలో ప్రస్తుత అధికార పార్టీలు ఎన్నికల హామీల్లో ప్రకటించాయి. హామీలు ప్రకటన ముందు పార్టీలు..అమల్లో వెనుకడుగు వేస్తున్నాయి. ఏపీలో 'అన్నదాత సుఖీభవ' పేరుతో ఈ పథకాన్ని అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇటీవలె వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు... పెట్టుబడి సాయంపై ప్రకటన చేశారు. సంక్రాంతి తర్వాత అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తామని ప్రకటించారుగతంలో పంటల సాగుకు ముందు రైతు భరోసా పేరిట రూ.15 వేలు పెట్టుబడి సాయం అందించారు. కూటమి ప్రభుత్వం రైతులు కోరుతున్నారు.ఖరీఫ్ ముగిసి రబీ వస్తున్నా...ఏపీ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయలేదని విమర్శలు వస్తున్నాయి. రాష్ట్రంలో 52 లక్షల మంది రైతులకు ఆ పథకం వర్తింపచేయాలంటే భారీగా నిధులు కావాలని, కానీ బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.4500 కోట్లు మాత్రమే కేటాయించిందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హులైన రైతులకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తామని ఎన్నికల సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబు హామీ ఇచ్చిన విషయం తెలుస్తోంది. ఈ విషయాన్ని టీడీపీ మేనిఫెస్టోలో పెట్టింది. ఈ పెట్టుబడి సాయం ఎప్పుడు అందుతుందా అని రైతన్నలు ఎదురుచూస్తున్నారు.ఇక తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరుతో ఎకరాకు రూ. 10 వేలు రెండు విడతల్లో ఇచ్చేది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని రైతు భరోసా పేరుతో ఎకరాకు రూ. 15 వేలు ఇస్తామని ప్రకటించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది రైతు బంధు మాదిరిగా భూరికార్డుల ఆధారంగా కాకుండా.. సాగు భూమి లెక్కల ఆధారంగా అందించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది.గత ప్రభుత్వంలో రైతు బంధుకు పరిమితి లేదు. కొండలు, గుట్టలు, రహదారులు, అధికారులు, వ్యాపారులు, ఇలా ఎవరికైనా రైతు బంధు జమ అయ్యేది. కాంగ్రెస్ సర్కార్ అర్హులైన వారికి మాత్రమే రైతు భరోసా అందించాలని నిర్ణయించింది. ఇందుకోసం ఇన్ని ఎకరాలకు రైతు భరోసా అందించాలని పరిమితి విధించనుంది. 5 నుంచి 10 ఎకరాల వరకు రైతులకు రైతు భరోసా అమలు చేయాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. గతంలో రైతుబంధు పట్టా భూములకే వచ్చింది. దీంతో అసైన్డ్ భూములు ఉన్నవారు నష్టపోయారు. కౌలు రైతులకు ప్రయోజనం లేకుండా పోయింది. ఇవన్నీ గుర్తించిన ప్రస్తుత ప్రభుత్వం వారి గురించి కూడా ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. వీలైనంత త్వరలో రైతు భరోసా అందించాలని రైతులు కోరుతున్నారు.

లోని చిల్లపల్లి గ్రామాన్నిమంథని డివిజనల్ పంచాయతీ అధికారి కే సతీష్ కుమార్ మంగళవారం సందర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేను నేటికి వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించే నర్సరీని సందర్శించి నాణ్యమైన విత్తనాలు నాటాలని 100 శాతం జర్మినేషన్ రావాలని పేర్కొన్నారు., చిల్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. గ్రామంలో పన్నుల వసూల్లను జనవరి 15 లోపు పూర్తిచేయాలని గ్రామ కార్యదర్శి ని ఆదేశించారు.

# గిరిజనుల స్వయం పాలనకు తూట్లు పొడుస్తున్న కాంగ్రెస్



నర్సంపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31: పత్తినాయక్ తండా గ్రామపంచాయతిని అమీనాబాద్ లో విలీనం చేయాలనే ప్రతిపాదన ఖండిస్తున్నట్లు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు.తండాలు ఆత్మగౌరవం,స్వయం ప్రతిపత్తితో బ్రతకాలనే ఉద్దేశంతో నాడు తండాలను గ్రామపంచాయతీలుగా కేసీఆర్ మార్చారని,అందులో బాగంగానే నర్సంపేట నియోజకవర్గంలో 76 నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసినట్లు వివరించాడు.తండాలకు రోడ్లు వేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని,వివిద దశల్లో ఉన్న రోడ్డు పనులను వెనక్కి పంపి తండాల అభివృద్ధిని అడ్డుకున్న చరిత్ర కాంగ్రెస్ దే నని పెద్ది విమర్శించారు.ఎమ్మెల్యే సొంత గ్రామంలో పతినాయక్ తండాను విలీనం చేయాలనుకోవడం తండావాసుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయటవే అవుతుంది విమర్శించారు.తండా ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా భయటవారిని తీసుకువచ్చి దౌర్జన్యం చేయడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు.గ్రామసభ అనేది గ్రామస్తులు,గ్రామ సంబందిత అధికారుల సమక్షంలో జరగాలి,అలాంటిది గిరిజనేతర,నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో వారి అభిప్రాయాన్ని తండావాసులపై రుద్దటాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు.అదికారులు, పోలీసులను అడ్డు పెట్టుకుని గ్రామస్తుల సమ్మతి లేకుండా గ్రామసభ నిర్వహించాలనుకోవడం మూర్కత్వం కాదా అని ప్రశ్నించారు.గిరిజనులు స్వయంపాలన లో బ్రతకడం ఎమ్మెల్యే మాదవరెడ్డికి ఇష్టం లేదా అంటూ విమర్శిస్తూ,మిగిలిన 76 తండా,గ్రామపంచాయతీలను విలీనం చేసి గిరిజనులకు స్వయంపాలనను దూరం చేసే కుట్రకు పాల్పడే కార్యక్రమానికి దారిస్తూరని,గిరిజనలోకం మీకు తగిన గుణపాఠం చెప్పుతారని అన్నారు.కాంగ్రెస్ నాయకులకు పోలీసులు,అదికారులు వంతపాడటం హేయమైన చర్య,గ్రామపంచాయతీల ఉనికి ప్రశ్నార్థకం చేసేదిగా ఎమ్మెల్యే తీరు ఉందని విమర్శించారు.




## కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామిలు నేరవెర్చకుండా..

# సంవత్సరకాలంగా మోసం చేస్తుంది

**- 5 ఎళ్ల మా పాలనలో రామగుండానికి మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల ఎర్పాటు చేయుంచాము**

**- తొలి సిఎం కేసీఆర్ ని నిందించడం తప్ప కాంగ్రెస్ చేసింది ఏమి లేదు**

**- తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి దిక్సూచి మార్చేందుకు తొలి సిఎం కేసీఆర్ శ్రమించారు**

**- రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్**




రామగుండం, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31: కాంగ్రెస్ పార్టీ ప్రజలను వంచించింది... 2023 ఎన్నికల్లో ఇచ్చిన హామిలను నెర్చవెర్చకుండా సంవత్సర కాలంగా ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశం ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిలైనా మహీళలకు 2500, వృద్దులకు 4 వేల ఫించన్ రైతు భరోసా రైతు బంధు విద్యార్థులు స్కూటీలు తదితర హామిలు 2025వ సంవత్సరంలోనైనా నేరవెర్చాలని డిమాండ్ చేశారు. లేదంటే బి.ఆర్.ఎస్ పార్టీ పక్షానా పోరాడుతామని హెచ్చరించారు. రామగుండం ప్రజలందరి ఆశీర్వాదం తో 2018లో ఎమ్మెల్యే గెలిచిన తర్వాత 2 సంవత్సరాల పాటు కారోనా మహమ్మరి ప్రజల జీవితాలను అతలకుతలం చేసిందని గుర్తుచేశారు. సందర్భంలో ప్రజలందరికీ అండగా నిలిచామన్నారు. అనాడు పెదప్రజలు ఆసుపత్రికి వెళ్లామన్నా సౌకర్యాలు లేవు... కాలుష్యానికి నిలయంగా ఉన్న రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి కార్పోరేట్ స్థాయి వైద్యం అందాలన్నా సంకల్పంతో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ని మెప్పించి ఒప్పించి ఈ ప్రాంతానికి సింగరేణి సంస్థ ద్వారా 510 కోట్లతో సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ వైద్యకళాశాలను, నర్సింగ్ కళాశాలను తన 5 ఎళ్ల కాలంలో విజయవంతంగా ఎర్పాటు చేయుంచామని చెప్పారు. మెడికల్ కళాశాల నర్సింగ్ కళాశాల పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. తెలంగాణ రాష్టాన్ని దేశానికే దిక్సూచి చేయాలని కేసీఆర్ 10 ఎళ్ల శ్రమించారన్నారు. దేశంలో ఎక్కువ లేని రైతు సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసింది బి.ఆర్.ఎస్ పార్టీ తొలి సిఎం కేసీఆర్ అన్నారు. అభివృద్ధి సంక్షేమ చెస్తాం మార్పు తీసుకువస్తామని చెప్పి అధికారంలోకి వచీన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంగా ఇచ్చిన హామిలను నెరవెర్చాకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ రాష్ట్రాన్ని 10 ఎళ్ల పాటు అభివృద్ధి సంక్షేమంలో ముందుకు తీసుకువేళ్లినా తొలి సిఎం కేసీఆర్ ని కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలం వారిపై నిలపినిందాలు వేస్త మాటాలు మాట్లాడుతూ కాలం గడిపిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేఖరుల సమావేశం లో కార్పోరేటర్లు బాదె అంజలి కల్వచర్ల కృష్ణ వేణీ జనగామ కవిత సరోజినీ కుమ్మరి శ్రీనివాస్ గాధం విజయ నాయకులు అచ్చే వేణు చెలకలపల్లి శ్రీనివాస్ నారాయణదాసు మారుతి సట్టు శ్రీనివాస్ పిల్లి రమేష్ మెతుకు దేవరాజ్ ఇరుగురాళ్ల శ్రావన్ నిట్టూరి రాజు ముద్దసాని సంధ్యా రెడ్డి ఆవునూరి వెంకటేష్ బొబ్బిలి సతీశ్ వెంకన్న కొడి రామకృష్ణ అల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు

# వేసవి లోపు పెద్దపల్లి కునారం రైల్వే పై ఓవర్ బ్రిడ్జి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31:రాబోయే వేసవి లోపు పెద్దపల్లి కూనారం రైల్వే పై ఓవర్ బ్రిడ్జి ఒక వైపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి కూనారం రైల్వే పై ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ 119 కోట్ల 50 లక్షల వ్యయంతో పెద్దపల్లి కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రభుత్వం నిర్మిస్తుందని తెలిపారు. పెద్దపల్లి కూనారం ఆర్.ఓ.బీ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన పెండింగ్ భూ సేకరణ డిమాండ్ నోటీస్ జనరేట్ చేసి ఆర్ అండ్ బి అధికారులకు అప్పగించాలని కలెక్టర్ సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించా రు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదలైన నేపథ్యం లో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని, వచ్చే సమ్మర్ సీజన్ లోపు కనీసం ఒకవైపు ఆర్.ఓ.బీ పూర్తి చేసి ప్రయాణికులకు అందు బాటు లోకి తీసుకుని రావాలని కలెక్టర్ ఆదేశించారు. రైల్వే ఓవర్ బ్రిడ్జికి సంబంధించిన సర్వీస్ రోడ్డు పనులు సమాంతరంగా జరగాలని, వీటిని సమ్మర్ నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఈఈ భావ్ సింగ్, తహసిల్దార్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖని లో యువకుని పై కత్తిపోట్లు



గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31: గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రాంగణంలో పట్టపగలు విద్యార్థులు చూస్తూ ఉండగానే అత్యాయత్నం జరిగింది. కంప్యూటర్ సెంటర్లో పనిచేస్తున్న నంది శ్రీనివాసు ను ఒకరు తల్వార్ తో హత్య ప్రయత్నం చేశారు. నంది శ్రీనివాస్ కు తీవ్రంగా కత్తిపో టులో పడ్డాయి. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేస్తున్నారు.

# ఉద్యోగాలు పర్మినెంట్ చేసేవరకు అండగా ఉంటాం

**-దీక్షకు మద్దతు తెలిపిన బిజెపి నేత లావణ్య**



పెద్దపల్లి , యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31: రాష్ట్రంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు అందరిని రెగ్యులరైజ్ చేస్తామని ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చ రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత కొన్నిరోజులుగా సమగ్ర శిక్షణ కాంట్రాక్టు ఉద్యోగులు చేస్తున్న ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు సోమారపు లావణ్య ప్రకటించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల్లో విద్యాశాఖ అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన సమగ్ర శిక్షణ అభియానులో భాగంగా భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయ్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టి పెద్దమొత్తంలో నిధులు కేటాయించారని తెలిపారు. ఇందుకోసం ఆయా రాష్ట్రాలకు ఉద్యోగులను నియమించుకునే వెసులుబాటును కల్పించారని గుర్తు చేశారు. అయితే చాలాకాలంగా కాంట్రాక్టు ఉద్యోగులతో నెట్టుకొస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు వారిని రెగ్యులరైజ్ చేయడంలో పూర్తిగా విఫలం అయ్యాయని దుయ్యబట్టారు. క్రితం ఏడాది ఎన్నికల ప్రచార సభల్లో సమగ్ర శిక్షణలో ఉన్న ఒప్పంద ఉద్యోగులను రెగ్యూలరైజ్ చేస్తామని ఊదరగొట్టిన ప్రస్తుత ముఖ్యమంత్రికి నెలరోజులుగా చేస్తున్న ఆందోళన కనిపించడం లేదా అని నిలదీశారు. ఉద్యమంలో పాల్గొంటున్న ఉద్యోగులను బెదిరింపులకు గురిచేయడం సిగ్గుచేటని విమర్శించారు. న్యాయమైన డిమాండ్ల సాధనకోసం చేస్తున ఉద్యోగుల పట్ల కక్ష్యసాధింపు ధోరణిని విడనాడాలని హితవు పలికారు. పనికి సరిపడా వేతనం కల్పించి, ఉద్యోగ భద్రత కల్పించాలని లావణ్య డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సమగ్ర శిక్షణ ఉద్యోగులతో కలిసి భారీ ఉద్యమాలకు శ్రీకారం చుడతమాని ఆమె హెచ్చరించారు.



కాకినాడ కాజా ఎంతప్రత్యేకమో.! న్యూ ఇయర్,సంక్రాంతి పండుగల సీజన్లో భైంసా పట్టణంలో గేవర మిఠాయి అంత ప్రత్యేకం.తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా కనిపించని రాజస్థానీ రకం స్వీట్ గేవర కేవలం భైంసా పట్టణంలో ప్రతి సంక్రాంతికి తయారై సందడి చేస్తుంది. తాలూకాలో న్యూ ఇయర్,సంక్రాంతి వచ్చిందంటే చాలు ఈ స్వీట్ తిననివారు ఉండరు. సంక్రాంతి రోజు ఈ స్వీట్ (గేవర) తినడం కాలక్రమంగా రివాజ్ అయిపోయింది.గత కొన్ని దశాబ్దాలుగా రాజస్థానీలు భైంసాలో స్థిరపడి ఉండడంతో ఇక్కడి వారికి ఈ మిఠాయి పరిచయం చేశారు.మైదాపిండి, వనస్పతి, పాలు, నెయ్యి, చక్కెరతో తయారయ్యే ఈ మిఠాయిని దాదాపు 45 సంవత్సరాల కిందట భైంసా పట్టణ ప్రజలకు పరిచయం అయింది. కేవలం సంక్రాంతి పండగ సీజన్లోనే ఈ రకం స్వీట్ దొరుకుతుంది. ఇక్కడ తయారు చేసే గేవర తెలంగాణ పలు జిల్లాలు, దేశ పలు రాష్ట్రాలు, అమెరికా, దుబాయ్ లాంటి దేశాలకు సైతం ఇష్టంగా తీసుకెళ్తారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఈ స్వీట్ కి మలాయి కలిపి మాలాయి గెవరను సైతం తయారు చేస్తున్నారు. ఇక్కడి ప్రజలకు ప్రస్తుతం ఈ స్వీటు న్యూ ఇయర్, సంక్రాంతి పండగ రోజు కచ్చితంగా తినాలి అన్నంత ఆనవాయితీ అయిపోయింది.ప్రస్తుతం ఈ మిఠాయి లను నిర్మల్ జిల్లా కి ఆనుకొని వున్న నిజామాబాద్ లో సైతం తయారు చేస్తున్నారు.

## సిఐ దురుసు ప్రవర్తనపై న్యాయవాదుల నిరసన

**అనంతపురం, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31:**అనంతపురం జిల్లా బార్ అసోసియేషన్ కు చెందిన సీనియర్ న్యాయవాది బివి శేషాద్రి పట్ల దురుసుగా ప్రవర్తించి అతని చావుకు కారణమైన అనంతపురం త్రీటౌన్ సీఐ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గిద్దలూరు బార్ అసోసియేషన్ కు చెందిన న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి మంగళవారం తమ నిరసనలు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సీఐ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఆదరిస్తున్న ప్రాంతాలుగా ముద్రపడ్డాయి. అటువంటి ఉత్తరాంధ్రలో టీడీపీ రాజకీయ జీవితంలో తొలిసారి పరాభవం 2019లో జరిగింది. అదే సమయంలో వైసీపీని అందలం ఎక్కించి జనాలు కూర్చోబెట్టారు. అయితే అంది వచ్చిన అవకాశాన్ని వైసీపీలో నాయకులు సీనియర్లు ఎంతవరకూ సద్వినియోగం చేసుకున్నారు అన్నది పక్కన పెడితే ఈ రోజు భారీ పరాజయం మాత్రం పార్టీని కుంగతీస్తోంది. టీడీపీ మళ్లీ పుంజుకుంది. పటిష్టంగా మారింది. కూటమిలోని జనసేనకు కూడా ఉత్తరాంధ్రలో సామాజిక బలం ఉ ండడంతో టీడీపీకి అన్నింటా కలసివస్తోంది. ఈ క్రమంలో వైసీపీలో నిస్తేజం నిండా ఆవరించింది. నేతలు ఎక్కడికక్కడ చతికిలపడిపోయారు. రేపటి రోజు గురించి బెంగపడుతూ కాలం గడుపుతున్నారు. వైసీపీలో ఉంటే తమకు తమ వారసులకు మంచి భవిష్యత్తు దక్కుతుందా అన్న సందేహాలలో చాలామంది ఉన్నారు. మళ్లీ ఫ్యాన్ జోరు చేస్తుందా లేదా అన్న అనుమానాలు అణువణువునా నాయకులలోనే ఉండడం గమనార్హం. అనేక దశాబ్దాలుగా రాజకీయాలలో ఉంటూ గెలుపోటములు చవి చూసిన వారు సైతం 2024 ఎన్నికలలో ఓటమిలో మైండ్ సెట్ మార్చుకుంటున్నారా అన్న చర్చ కూడా సాగుతోంది. వైసీపీలో ఉంటే రాజకీయం ముందుకు సాగదు అన్న నిశ్చయానికి వచ్చిన వారు అంతా నిశ్శబ్దం అయ్యారు. అయితే వారు పార్టీలోనే ఉంటున్నారు కానీ చడీ చప్పుడూ అయితే లేదు. వైసీపీలోనే ఉంటూ ఎదురు చూపులు చూస్తున్నారు. వేరే పార్టీలలోకి వెళ్లిపోవడానికి ఉన్న పార్టీ నుంచే రాజకీయం చేసుకుంటున్నారు అన్నది కూడా ప్రచారంలో ఉన్న మాట. దాంతో పార్టీ అధినాయకత్వానికి కూడా ఈ తీరుతెన్నులు అసలు అర్థం కావడంలేదు. పార్టీలో ఉన్నట్లా లేనట్లా అన్నది సైతం బోధపడడంలేదు. పార్టీతో పట్టనట్లుగా ఉంటున్న వారు బయటకు వెళ్తే స్పష్టత వస్తుంది. కానీ అలా చేయడంలేదు, వైసీపీ నేతలుగా ఉంటూనే రాజకీయ రాయబేరాలు చేసుకుంటున్నారని అంటున్నారు. దాంతో వైసీపీలో ఏమి జరుగుతోంది అన్నది హైకమాండ్‌కు కూడా తోచని స్థితిగా ఉంది. ఉత్తరాంధ్రలో చాలామంది సీనియర్ నేతలు, రాజకీయ ప్రముఖులు కూడా ఇపుడు పార్టీ పట్ల అంత ఆసక్తిని చూపించకపోవడం విచిత్రమైన పరిణామంగానే చూడాలని




అంటున్నారు. వీరి విషయంలో ఏమి చేయాలన్నది కూడా అధినాయకత్వానికి తెలియని విషయంగా మారుతోంది. పార్టీలో ఉన్న సీనియర్లను పక్కన పెట్టలేక అలాగని కొనసాగించలేక హైకమాండ్ సతమతమవుతోంది. దాంతో ఇటీవల కాలంలో ఉ త్తరాంధ్రలోని పార్టీ నాయకులకు కబురు పంపుతోంది. పార్టీలో ఉ ంటే పదవులు ఇస్తామని మళ్లీ చురుకుగా పనిచేయాలని కోరుతోంది. అలాంటి అవకాశం ఉన్నవారంతా అధినాయకత్వం ప్రతిపాదనలకు ప్రతిస్పందిస్తారని హైకమాండ్ ఆలోచనగా ఉంది. ఒకవేళ అలా పార్టీ సూచనలను పట్టించుకోకపోతే వేరే ప్రత్యామ్నాయాలను వెతుక్కోవాలని కూడా వైసీపీ హైకమాండ్ సీరియస్‌గానే యోచిస్తోందని అంటున్నారు. ఇదిలా ఉండగా శ్రీకాకుళం జిల్లాకు చెందిన మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు విషయంలోనూ పార్టీ ఇదే ప్రతిపాదన పెట్టింది. పార్టీ ఇన్‌చార్జి పదవి ఇస్తామని తెలియచేసింది. దానిని తీసుకోవడానికి ఆసక్తి లేకపోతే సమర్థులైన నాయకులను సూచించమని కూడా కోరిందని ప్రచారం సాగుతోంది. దానికి ధర్మాన ప్రసాదరావు నుంచి ఇంకా స్పందన రాలేదని అంటున్నారు. ఇదే తీరున జిల్లాలో చాలామంది నాయకులు ఉ న్నారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారామ్ ప్రాతినిధ్యం వహించిన ఆముదాలవలసలో కొత్త ఇన్‌చార్జిని వైసీపీ నియమించింది. చింతాడ రవికుమార్‌ను అక్కడ పార్టీ నియమించి బాధ్యతలు చూసుకోమని కోరింది. దాంతో తమ్మినేని పార్టీలో ఉంటారా లేక వేరే ఆలోచనలు చేస్తారా అన్నది కూడా చర్చనీయాంశంగా ఉంది. పాలకొండలో మాజీ ఎమ్మెల్యే విశ్వసరాయి కళావతి రాజకీయాల పట్ల విముఖంగా ఉన్నారని అంటున్నారు. అక్కడ పార్టీ వేరే వారిని చూసుకోవాల్సి ఉ ంది. విజయనగరం జిల్లాలో చూసుకుంటే మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి కూడా అంత చురుకుగా లేరు అన్న వార్తలు వస్తున్నాయి. ఆయన తన రాజకీయ వారసురాలి భవితవ్యం గురించి ఆలోచిస్తున్నారని అంటున్నారు. సాలూరు నుంచి వరసగా నాలుగు సార్లు గెలిచిన మాజీ ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర కూడా నిరాసక్తతగా ఉన్నారని ప్రచారం సాగుతోంది. ఉమ్మడి విశాఖ జిల్లాలో చూసుకుంటే ఎలమంచి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజు పెద్దగా సందడి చేయడంలేదు. ఆయన కాంగ్రెస్ టీడీపీ-వైసీపీ ఇలా పార్టీలు మారి వచ్చిన వారే. దాంతో వైసీపీ హైకమాండ్ ఇక్కడ కూడా వేచి చూసే ధోరణిలోనే ఉంది. ఇలా మూడు ఉమ్మడి జిల్లాలలోని 34 అసెంబ్లీ నియోజకవర్గాలలో చాలాచోట్ల సరైన అభ్యర్థులు అయితే లేరు అన్న మాట ఉంది. అలాగని సీనియర్లను కాదంటే పార్టీలో వర్గపోరు మొదలవుతుందని ఆలోచిస్తున్నారు. అందువల్ల సీనియర్లు ఏదైనా నిర్ణయం తీసుకుంటే దానికి అనుగుణంగా పార్టీ కూడా తమదైన నిర్ణయాలు ప్రకటించాలని చూస్తోంది. దీంతో వైసీపీలో అంతటా వేచి చూసే ధోరణి కనిపిస్తోంది.

# ఐటీ హబ్ దిశగా అడుగులు...




**విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31:** రాబోయే ఐదేళ్లలో ఏపీని ఐటి హబ్‌గా మార్చేందుకు మంత్రి లోకేష్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాలతోపాటు ఉ పాధి కల్పన సబ్ కమిటీ ఛైర్మన్‌గా లోకేష్ రాష్ట్రానికి పరిశ్రమలు రప్పించేందుకు కృషి చేస్తున్నా రు. 5 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పని చేస్తున్నారు. గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవంతో నారా లోకేష్.. రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల అభివృద్ధిపై ఫోకస్ పెట్టారు. రాబోయే ఐదేళ్లలో రాష్ట్రాన్ని ఐటీ హబ్‌గా మార్చేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. పెద్దఎత్తున పరిశ్రమలను తీసుకొచ్చేందుకు కృషి చేస్తు న్నారు. అంతర్జాతీయంగా వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగు ణంగా.. డీప్ టెక్‌ను అభివృద్ధి చేసి.. తద్వారా యువతకు ఉద్యోగా వకాశాలు కల్పించాలని లోకేష్ సంకల్పించారు. ఇందులో భాగంగా ఇన్నొవేషన్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఫిజిక్స్ వాలాతో ఎంవోయూ కుదుర్చుకున్నారు. 1.గత ఆరు నెలలుగా లోకేష్ చేసిన కృషి ఫలితం గా గూగుల్ క్లౌడ్, టీసీఎస్ వంటి కంపెనీలు రాష్ట్రంలో యూనిట్లను స్థాపించేందుకు ముందుకు వచ్చాయి. 2.ఇప్పటికే 5 వేల మందికి ఉపాధి కల్పిస్తున్న హెచ్‌సీఎల్, మరో 15 వేల ఉద్యోగాలు కల్పించేలా సంస్థను విస్తరించడానికి ముందుకు వచ్చింది. లోకేష్‌తో చర్చల అనంతరం ఫాక్స్ కాన్ సిటీ ఏర్పాటుకు ఆ సంస్థ ప్రణాళికలు రూపొందిస్తోంది. 3.ఏపీలో పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా అక్టోబర్ 25 నుంచి వారంరోజుల పాటు లోకేష్ అమెరికాలో పర్యటించారు. సిలికాన్ వ్యాలీ, సీటెల్, న్యూయార్క్‌తో సహా ప్రధాన అమెరికా నగరాల్లో రోడ్‌షోలు నిర్వహించారు. ఏపీలో పెట్టుబడి అవకాశాలపై ప్రపంచస్థాయి టెక్నాలజీ సంస్థల సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లతో చర్చలు జరిపారు. 4.టెస్లా, గూగుల్, యాపిల్, అడోబ్, మైక్రోసాఫ్ట్, ఫాల్కాన్ ఎక్స్, సేల్స్ ఫోర్స్, జడ్ స్కాలర్ వంటి 100 ప్రముఖ కంపెనీల ప్రతినిధులను కలిసి.. రాష్ట్రంలో ఆయా సంస్థల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను వివరించారు. 5.ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో నూతన ఐటీ, ఎలక్ట్రానిక్స్ పాలసీలను లోకేష్ ప్రకటించారు. దేశంలో మరే రాష్ట్రంలోని లేని విధంగా ప్రోత్సాహకాలతో 2024-29 సంవ త్సరాలకు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ తయారీ విధానం, ఆంధ్రప్రదేశ్ సెమీకండక్టర్ అండ్ డిస్ప్లే ఫ్యాబ్ పాలసీ, ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్ పాలసీ, ఆంధ్రప్రదేశ్ డేటా సెంటర్ పాలసీలను ప్రకటించారు. 6.కేవలం ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ పరిశ్రమలపైనే కాకుండా.. ఇతర భారీ పరిశ్రమలను రాష్ట్రానికి రప్పించేందుకు లోకేష్ ప్రయత్నాలు చేస్తున్నారు. లోకేష్ చొరవతో రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో రూ.40 వేల కోట్ల పెట్టుబడులకు టాటా గ్రూప్ సిద్ధమైంది. 7.రాష్ట్రంలో రూ.65 వేల కోట్లతో 500 కంప్రెస్డ్ బయో గ్యాస్ యూనిట్ల స్థాపనకు రిలయన్స్ ఎనర్జీ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. ఆదిత్యమిట్టల్‌తో మంత్రి లోకేష్ జరిపిన వీడియోకాల్ చర్చలు ఫలించాయి. రెండుదశలుగా రాబోయే పదేళ్లలో రాష్ట్రంలో రూ. 1,40,000 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఆర్సెలర్ మిట్టల్, నిప్పాన్ స్టీల్ జాయింట్ వెంచర్ ముందుకు వచ్చింది. జనవరిలో రాష్ట్రంలో పర్యటించనున్న ప్రధాని నరేంద్రమోదీ అనకాపల్లి వద్ద ఈ ప్రాజెక్టుకు భూమిపూజ చేయనున్నారు. 8.ముంబయిలో మంత్రి లోకేష్ జరిపిన చర్చల ఫలితంగా.. వేదాంత అనుబంధ సంస్థ సెరెంటికీ గోల్డ్ రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తంచేసింది. రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో రూ.60 వేల కోట్లతో 10వేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన ప్రాజెక్టులను స్థాపించేందుకు ఆ సంస్థ సిద్ధమైంది. 9.రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో సైతం కమ్యూనికేషన్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చేందుకు లోకేష్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. యూనివర్సల్ సర్వీస్ ఆబ్లిగేషన్ ఫండ్ కింద చేపట్టిన 3 ప్రాజెక్ట్‌ల కోసం.. మొబైల్ టవర్లు, రైట్ ఆఫ్ వే కోసం భూమి కేటాయింపులు, అనుమతులు మంజూరు చేశారు. గిరిజన, గిరిజనేతర మారుమూల ప్రాంతాల్లో మొబైల్ సిగ్నల్ బ్లాక్ స్పాట్‌లను గుర్తించి, పరిష్కారానికి కృషిచేస్తున్నారు. 10.రాష్ట్రంలో ఈ-గవర్నెన్స్ అమలులో భాగంగా జీవోల జారీ రిజిస్టర్ పోర్టల్‌ను పునరుద్ధరించారు. ఈ-కేబినెట్ ప్రాజెక్ట్‌ని విజయవంతంగా అమలు చేస్తున్నారు. పౌరులకు సంబంధించిన 134న రకాల సర్టిఫికెట్లను వాట్సాప్ ద్వారా అందించేలా మెటాతో కీలక ఒప్పందం చేసుకున్నారు.

## రేపటికి ప్రపంచ జనాభా 809 కోట్లు!

**2024లో 7.1 కోట్లు పెరిగిన ప్రపంచ జనాభా**
**న్యూ ఇయర్ నాటికి అమెరికా జనాభా 34.1 కోట్లు**
**అమెరికా సెన్సస్ బ్యూరో నివేదిక అంచనా**



**న్యూయార్క్, డిసెంబర్ 31:** ఈ ఏడాదిలో(2024) ప్రపంచ జనాభా 7.1 కోట్లు పెరిగి కొత్త సంవత్సరం నాటికి 809 కోట్లకు చేరుకుంటుందని సోమవారం విడుదలైన అమెరికా జనాభా బ్యూరో నివేదిక అంచనా వేసింది. 2023తో పోలిస్తే 2024లో జనాభా పెరుగుదల స్వల్పంగా తగ్గి 0.9 శాతంగా నమోదైంది. 2025 జనవరిలో ప్రపంచ జనాభా 7.5 కోట్లు పెరుగుతుందని, ప్రతి సెకనుకు 4.2 జననాలు, 2.0 మరణాలు ప్రపంచవ్యాప్తంగా నమోదవుతాయని నివేదిక అంచనా వేసింది. 2024లో అమెరికా జనాభా 26 లక్షలు పెరిగింది. కొత్త సంవత్సరం నాటికి అమెరికా జనాభా 34.1 కోట్లకు చేరుతుందని సెన్సస్ బ్యూరో అంచనా వేసింది. 2025 జనవరిలో అమెరికాలో ప్రతి 9 సెకండ్లకు ఒక జననం, ప్రతి 9.4 సెకండ్లకు ఒక మరణం ఉంటుందని అంచనా. ప్రతి 23.2 సెకండ్లకు అమెరికా జనాభాకు ఒక అంతర్జాతీయ వలస జత అవుతుందని నివేదిక తెలిపింది. జననాలు, మరణాలు, అంతర్జాతీయ వలసలు అన్నీ కలిపి అమెరికా జనాభాలో ప్రతి 21.2 సెకండ్లకు ఒక వ్యక్తి పెరుగుదల ఉంటుందని పేర్కొన్నది. 2020 దశకంలో అమెరికా జనాభా దాదాపు 97 లక్షలు పెరిగింది. పెరుగుదల రేటు 2.9 శాతంగా ఉంది. 2010 దశకంలో అమెరికా జనాభా పెరుగుదల 7.4 శాతం ఉంది. 1930 దశకం తర్వాత ఇదే అత్యంత తక్కువ శాతం పెరుగుదల.

## ఎల్ఎండి నుంచి సాగు నీరు విడుదల

**కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31:** ఎల్ఎండి నుంచి దిగువ ఆయకట్టుకు కాకతీయ కెనాల్ ద్వారా నీటిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విడుదల చేసారు. వారబందీ పద్ధతిలో ఏడు లక్షల ఆయకట్టుకు నీటి విడుదల చేసారు. స్టేజ్ వన్ కి 8రోజుల, స్టేజ్ 2 కి 7రోజుల నీటి విడుదల అవుతుంది. స్టేజ్ 2 కి మొదటి దఫా నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. 2025 మార్చి 31 వరకు మాత్రమే నీటిని విడుదల చేయనున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి వెల్లడించారు.

# తెలంగాణ రీ బ్రాండింగ్..

## పోలీసుల లోగో మార్పు

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31:** తెలంగాణలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం పోలీసు చిహ్నాన్ని 'టీఎస్" (తెలంగాణ రాష్ట్రం) నుంచి టీజీ(తెలంగాణ ప్రభుత్వం) గా మార్చడానికి తీసుకున్న ఈ నిర్ణయం కాంగ్రెస్ పార్టీ, భారత రాష్ట్ర సమితి మధ్య కొనసాగుతున్న రాజకీయ పోటీకి ప్రతీక. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇప్పటికే టీఎస్ స్థానంలో టీజీ తెచ్చింది. రిజిస్ట్రేషన్లు అన్నీ టీఎస్‌కు బదులుగా టీసీతో జరుగుతున్నాయి. టీఎస్ఆర్టీసీ కూడా టీజీఆర్టీసీగా మారింది. ఇక ఇప్పుడు టీఎస్ పోలీస్‌లోగో కూడా మారిపోయింది. తెలంగాణ హోం శాఖ ఇటీవల కొత్త ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయాన్ని స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవి గుప్తా ప్రకటించారు. ఈ మార్పుల్లో భాగంగా, కానిస్టేబుల్‌ల నుంచి నాన్‌కేడర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వరకు ఉన్న సిబ్బందికి పీక్ క్యాప్‌పై మోనోగ్రామ్‌లో ఇప్పుడు "టీఎస్""కి బదులుగా "టీజీ" ఉంటుంది. అదనంగా, గతంలో 'తెలంగాణ స్టేట్ పోలీస్' అని చదివిన లోగో ఇప్పుడు 'తెలంగాణ పోలీస్'గా సరళీకృతం చేయబడుతుంది. అంతేకాకుండా, షోల్డర్ బ్యాడ్జ్‌లకు కూడా అప్‌డేట్‌లు ఉంటాయి.తెలంగాణలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం పోలీసు చిహ్నాన్ని 'టీఎస్" (తెలంగాణ రాష్ట్రం) నుంచి టీజీ(తెలంగాణ ప్రభుత్వం) గా మార్చడానికి తీసుకున్న ఈ నిర్ణయం కాంగ్రెస్ పార్టీ, భారత రాష్ట్ర సమితి మధ్య కొనసాగుతున్న రాజకీయ పోటీకి ప్రతీక. ఈ చర్య ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేసిన విస్తృత రీబ్రాండింగ్ ప్రయత్నంలో భాగం, ఇందులో కె.చంద్రశేఖర్ రావు (కేసీఆర్)హయాంలో బీఆర్ఎస్ హయాంలో స్థాపించబడిన రాష్ట్ర చిహ్నాలు మరియు చిహ్నాలను మార్చడం కూడా ఉందివాహన రిజిస్ట్రేషన్ ప్లేట్లలో అత్యంత ముఖ్యమైన మార్పు ఒకటి. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ గెజిట్ నోటిఫికేషన్ ద్వారా అధికారికంగా అధికారికంగా అన్ని వాహనాలకు సంబంధించిన రాష్ట్ర కోడ్ 'టీఎస్' నుంచి 'టీజీ'కి మార్చబడింది. ఈ అప్‌డేట్ అన్ని కొత్త వాహనాల రిజిస్ట్రేషన్‌లకు తక్షణమే అమలులోకి వస్తుంది, ఇది మునుపటి అడ్మినిస్ట్రేషన్ బ్రాండింగ్ నుండి స్పష్టమైన నిష్క్రమణను సూచిస్తుంది. వాహన రిజిస్ట్రేషన్‌తో పాటు వినియోగం ప్రభుత్వంలోని అన్ని అధికారిక పత్రాలు కమ్యూనికేషన్‌లకు విస్తరించబడుతుంది. ఇందులో విధాన పత్రాలు, ప్రభుత్వ ఉత్తర్వులు, నోటిఫికేషన్‌లు, సర్క్యులర్ నివేదికలు ఉన్నాయి, ఇవి ఇప్పుడు కొత్త సంక్షిప్తీకరణను ప్రతిబింబించేలా తప్పనిసరి. ప్రభుత్వ రంగ సంస్థలు, రాష్ట్ర ఏజెన్సీలు, స్వయంప్రతిపత్త




సంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థలకు ఈ ఆదేశం వర్తిస్తుంది, అన్ని రకాల అధికారిక కమ్యూనికేషన్‌లు కొత్త గుర్తింపుకు అనుగుణంగా ఉండేలా చూస్తాయి.ఈ మార్పు ప్రభుత్వ కార్యాలయాల లోపల, వెలుపల, అలాగే రాష్ట్ర ప్రభుత్వంతో అనుబంధించబడిన వెబ్‌సైట్‌లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లపై కూడా ప్రభావం చూపుతుంది. ఈ ప్రాంతాలలో 'టీఎస్'కి సంబంధించిన అన్ని సూచనలు 'టీజీ'తో భర్తీ చేయబడతాయి, ఇది వివిధ కమ్యూనికేషన్ ఛానెల్‌లలో కొత్త బ్రాండింగ్‌ను బలోపేతంచేస్తుంది. ఇంకా,ఈ మార్పుతో కలిపి ఇతర రాష్ట్ర చిహ్నాలను నవీకరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం యోచిస్తోంది.



సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31: తెలంగాణలో ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల అక్రమాలను అరికట్టే విధంగా నియంత్రణ చట్టాన్ని రూపొందించాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రవి అన్నారు. మంగళవారం భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ( యూఎస్ఎఫ్ఐ ) ఆధ్వర్యంలో సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ లో సిద్దిపేట ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 విద్యా సంవత్సర ప్రారంభం నుంచి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులను అరికట్టే విధంగా అలాగే సామాన్య, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులకు లబ్ధి చేకూరే విధంగా నూతన ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చి ఇష్టానుసారంగా పెంచుతున్న ఫీజులను కట్టడి చేయాలని, ఒక్కొక్క పాఠశాలలో ఒక్కో రకమైన ఫీజులను నిర్ణయించడం అనేది సమ సమాజం లేకపోవడాన్ని సూచిస్తుంది. గతంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఫీజుల నియంత్రణ కోసం కమిటీని వేసిందని, కానీ దాని యొక్క సూచనలను అమలు చేసిన పాపాన పోలేదు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు నిదర్శనంగా కనబడుతుందని, ఆకునూరి మురళి ఆధ్వర్యంలో విద్యా కమిషన్ ని ఏర్పాటు చేసినా కూడా చట్టాన్ని రూపొందించడంలో మాత్రం ముందుకు రావడం లేదని, మరో ఆరు నెలల్లో 2025 విద్యాసంవత్సరం ప్రారంభమవుతున్నందున ఆలోపే ఒక పటిష్టమైన చట్టాన్ని రూపొందించి అమల్లోకి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు సతీష్,ప్రశాంత్, సందీప్, రాకేష్, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విధి నిర్వహణలో చేసిన సేవలే శాశ్వతం

### -అంకితభావంతో పనిచేసిన ఉద్యోగులకు తగిన గుర్తింపు ఎప్పటికీ ఉంటుంది
### -రాష్ట్ర అధ్యక్షులు కర్నాటి సాయి రెడ్డి



సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 31: ఉద్యోగ విధి నిర్వహణ కాలంలో చేసిన మంచి పనులే శాశ్వతంగా నిలిచిపోతాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. సిద్దిపేట రూరల్ మండలం చింతమడక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా విధులు నిర్వహించిన మహమ్మద్ జాకీర్ హుస్సేన్ ఉద్యోగ విరమణ కార్యక్రమం చింతమడక పి హెచ్ సి ఆవరణలో మంగళవారం జరిగింది ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు ఆరోగ్యశాఖ అధికారులు ఆరోగ్యశాఖ సంఘ నాయకులు పాల్గొని మాట్లాడారు. వైద్య ఆరోగ్యశాఖలో జాకీర్ హుస్సేన్ చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఉద్యోగిగా ఉద్యోగ సంఘంలో నాయకునిగా సిబ్బందికి సమస్యలు వచ్చినా పరిష్కారంలో ముందుండేవాడు అన్నారు. 34 సంవత్సరాల ఆయన ఉద్యోగ జీవితంలో ఎన్నో సేవలు అందించారన్నారు. అంకితభావంతో పనిచేసిన ఉద్యోగులకు తగిన గుర్తింపు ఎప్పటికీ ఉంటుందన్నారు. జాకీర్ హుస్సేన్ అలాంటి కోవలోకి వస్తారన్నారు.పేదలకు వైద్య సేవలు అందించి చేసిన ప్రాంతాల్లో పేరు తెచ్చుకున్నాడన్నారు.గత ప్రభుత్వం నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమంలో నోడల్ అధికారి గా పనిచేసి ఉన్నతాధికారుల మెప్పు పొందడంతో పాటు పేద ప్రజలకు సేవలందించిన పేరు తెచ్చుకున్నాడన్నారు. కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ హెచ్ వన్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కర్నాటి సాయి రెడ్డి, మాజీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ కాశీనాథ్ వైద్య ఆరోగ్యశాఖ ఏవో నవీన్ రాజ్, జర్నలిస్టు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, సిద్దిపేట ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కూతురు రాజిరెడ్డి, చింతమడక వైద్యాధికారి డాక్టర్ భాస్కర్, భరత్ సత్యనారాయణ, పూజల చంద్రశేఖర్, మహేందర్, చక్రధర్, మురళీధర్ రెడ్డి, నవీన్ రాజ్ , రవీందర్ రెడ్డి, నక్క రాములు, బాలయ్య,రాంచంద్రం, నారాయణ నాగజ్యోతి, పాండురంగం, అప్తాలమిస్ట్ శ్రీనివాస్, జైనోద్దీన్,కలీం, పరంకుశం, కృష్ణమూర్తి ,యాదిరెడ్డి ,మహేందర్ రాజేందర్,శోభ , రిటైర్డ్ టీచర్ ఫక్రుద్దీన్,తదితరులు మాట్లాడారు. జిల్లా వైద్యశాఖ సిబ్బందితోపాటు ఇతర జిల్లా నుంచి వచ్చిన అధికారులు వైద్య సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.



పునరాగమనం చేస్తారని ఆశిద్దాం. భారత దిగ్గజ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీకి ఈ ఏడాది పీడకలలా మారింది. అతను మొత్తం మూడు ఫార్మాట్లలో 32 ఇన్నింగ్స్‌లలో 655 పరుగులు మాత్రమే చేశాడు. అతని సగటు 21.83గా ఉంది. ఈ సమయంలో అతను ఒక సెంచరీ, రెండు అర్ధసెంచరీలు మాత్రమే చేశాడు. భారత కెప్టెన్ రోహిత్ శర్మ పరిస్థితి కూడా అలాగే ఉంది. రోహిత్ శర్మ ఈ ఏడాది అన్ని ఫార్మాట్లలో కలిపి 28 మ్యాచ్‌లు ఆడి మొత్తం 1154 పరుగులు చేశాడు. అతని బ్యాట్ నుంచి కేవలం రెండు సెంచరీలు మాత్రమే వచ్చాయి. అతను ఖచ్చితంగా ఈ సంవత్సరం భారతదేశాన్ని టీ20 ప్రపంచ ఛాంపియన్‌గా నిలబెట్టాడు. అయితే, రోహిత్ తన బ్యాటింగ్‌లో మాత్రం కష్టపడుతున్నాడు. భారత కెప్టెన్ రోహిత్ శర్మ పరిస్థితి కూడా అలాగే ఉంది. రోహిత్ శర్మ ఈ ఏడాది అన్ని ఫార్మాట్లలో కలిపి 28 మ్యాచ్‌లు ఆడి మొత్తం 1154 పరుగులు చేశాడు. అతని బ్యాట్ నుంచి కేవలం రెండు సెంచరీలు మాత్రమే వచ్చాయి. అతను ఖచ్చితంగా ఈ సంవత్సరం భారతదేశాన్ని టీ20



ప్రపంచ ఛాంపియన్‌గా నిలబెట్టాడు. అయితే, రోహిత్ తన బ్యాటింగ్‌లో మాత్రం కష్టపడుతున్నాడు. బంగ్లాదేశ్ ఆటగాడు నజ్ముల్ హుస్సేన్ శాంటో 2024లో అన్ని ఫార్మాట్లలో 25 సగటుతో 961 పరుగులు చేశాడు. కాగా, అతను 34 మ్యాచ్‌లు ఆడాడు. టెస్టులో ఎనిమిది మ్యాచ్‌ల్లో కేవలం 317 పరుగులు మాత్రమే చేశాడు. అతని సగటు 21 మాత్రమే. అంతే కాకుండా తన కెప్టెన్సీలో కూడా అద్భుతాలు చేయలేకపోయాడు. మిస్టరీ స్పిన్నర్‌గా పేరొందిన పాకిస్థాన్ ఆటగాడు అబ్రార్ అహ్మద్ అన్ని ఫార్మాట్లలో కలిపి 20 వికెట్లు మాత్రమే తీశాడు. కాగా, అతను 13 మ్యాచ్‌లు ఆడాడు. టీ20లో అతని ఆటతీరు బాగానే ఉంది. కానీ, టెస్టుల్లో అతను రాణించలేకపోయాడు. ఆ తర్వాత అతను టెస్టు జట్టు నుంచి కూడా నిష్క్రమించే మార్గం వెతకాల్సి వచ్చింది. ఈ జాబితాలో దక్షిణాఫ్రికా స్టార్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ క్వింటన్ డి కాక్, యువ ఫాస్ట్ బౌలర్ గెరాల్డ్ కోయెట్జీ కూడా ఉన్నారు. 2024లో టి-20 ఇంటర్నేషనల్‌లో డి కాక్ ప్రదర్శన చాలా పేలవంగా ఉంది. 12 మ్యాచ్‌ల్లో 307 పరుగులు మాత్రమే చేశాడు. అతని సగటు 25.58. దక్షిణాఫ్రికా యువ బౌలర్ గెరాల్డ్ కోయెట్జీ తన ప్రదర్శనలో నిలకడను ప్రదర్శించడంలో విఫలమయ్యాడు. 2024లో అన్ని ఫార్మాట్లలో 7 మ్యాచ్‌ల్లో 10 వికెట్లు మాత్రమే తీశాడు.

## బాగా క్రికెట్ ఆడితే పీఆర్ అవసరం రాదు

### టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ



సోషల్ మీడియా, పబ్లిక్ రిలేషన్స్(పీఆర్) ప్రచారాలపై టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. బాగా ఆడితే ఎలాంటి పీఆర్ అవసరం లేదన్నాడు. అనామక ఆటగాడిగా భారత క్రికెట్‌లో ఎంట్రీ ఇచ్చిన ధోనీ అసాధారణ ప్రదర్శనతో టీమిండియా కెప్టెన్‌గా ఎదిగాడు. తన సారథ్యంలో భారత్‌ను మూడు సార్లు విశ్వవిజేతగా నిలబెట్టి ఈ ఘనత సాధించిన తొలి కెప్టెన్‌గా చరిత్రకెక్కాడు. 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్, 2013 ఛాంపియన్స్ ట్రోఫీలో ధోనీ సారథ్యంలోనే టీమిండియా గెలుచుకుంది. దాంతోనే ధోనీకి విపరీతమైన పాపులారిటీ సొంతమైంది. ప్రపంచవ్యాప్తంగా అతనికి అభిమానులు ఉన్నారు. అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమైన ఐదేళ్లు అవుతున్నా అతని చరిష్మా తగ్గడం లేదు. కేవలం ఐపీఎల్‌లో మాత్రమే కొనసాగుతున్న ధోనీ బ్రాండ్ వాల్యూ కోహ్లీతో సమంగా ఉంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ధోనీని పీఆర్ మేనేజ్‌మెంట్ గురించి ప్రశ్నించగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'నేనెప్పుడూ సోషల్ మీడియాకు పెద్ద అభిమానిని కాదు. 2004లో నేను అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాను. ఆ సమయంలో ట్విటర్ అప్పుడప్పడే పాపులర్ అవుతోంది. ఆ తర్వాత ఇన్‌స్టాగ్రామ్ వచ్చింది. మనం కూడా పీఆర్ క్యాంపెయిన్ చేద్దామని నా మేనేజర్లంతా చెప్పేవారు. అయితే నేను వద్దన్నాను. నేను క్రికెట్ బాగా ఆడితే ఎలాంటి పీఆర్ అవసరం రాదాని వారికి చెప్పాను.'అని ధోనీ చెప్పుకొచ్చాడు. సోషల్ మీడియా రాజ్యమేలుతున్న ఈతరంలో ప్రతీ ఒక్కరు పీఆర్ మేనేజ్‌మెంట్ చేస్తున్నారు. ముఖ్యంగా రాజకీయ నాయకులు, సినీ, క్రికెట్ సెలెబ్రిటీలు తమ పాపులారిటీని పెంచుకోవడానికి పీఆర్‌లను నియమించుకుంటున్నారు. సెలెబ్రిటీలకు సంబంధించిన విషయాలను సోషల్ మీడియా, మీడియా వేదికగా ప్రచారం చేయడమే పీఆర్‌ల పని.2004లో బంగ్లాదేశ్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌తో ధోనీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. ఫస్ట్ మ్యాచ్‌లోనే ధోనీ డకౌటయ్యాడు. వైజాగ్ వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన వన్డేలో విధ్వంసకర శతకంతో తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. ఆ క్షణం నుంచి ధోనీ వెనుదిరిగి చూసుకోలేదు. 2019 వన్డే ప్రపంచకప్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన సెమీఫైనల్లో చివరి మ్యాచ్ ఆడాడు. యాదృశ్చికమో ఏమో కానీ ఆ మ్యాచ్‌లో కూడా ధోనీ రనౌటయ్యాడు. 2020 ఆగస్ట్ 15న ధోనీ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. అప్పటి నుంచి కేవలం ఐపీఎల్ మాత్రమే ఆడుతున్నాడు.

## హ్యాట్రిక్ సెంచరీలతో చెలరేగిన మయాంక్ అగర్వాల్



విజయ్ హజారే టోర్నీలో కర్ణాటక కెప్టెన్ మయాంక్ అగర్వాల్ జోరు కొనసాగుతోంది. పంజాబ్, అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌ల్లో సెంచరీలు సాధించిన మయాంక్ ఇప్పుడు మూడో సెంచరీని నమోదు చేశాడు. హైదరాబాద్‌తో అహ్మదాబాద్‌లో జరుగుతున్న మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన కర్ణాటక ఓపెనర్‌గా మైదానంలోకి వచ్చిన మయాంక్ అగర్వాల్ అద్భుత బ్యాటింగ్‌ను ప్రదర్శించాడు. ఆరంభం నుంచే తన భీకర బ్యాటింగ్‌తో దృష్టిని ఆకర్షించిన వెటరన్ ఆటగాడు 112 బంతుల్లో 2 సిక్సర్లు, 15 ఫోర్లతో 124 పరుగులు చేశాడు. దీంతో ప్రస్తుత విజయ్ హజారే టోర్నీలో వరుసగా మూడు సెంచరీలు బాదిన హీరో అయ్యాడు. అంతకుముందు పంజాబ్‌పై 127 బంతుల్లో 139 పరుగులు చేశాడు. అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో 45 బంతుల్లో అజేయంగా 100 పరుగులు చేశాడు. ఇప్పుడు మూరంకి కూడా హైదరాబాద్ పై టోటల్ కలెక్ట్ చేసింది.

## రెండో టీ20 మ్యాచ్ లో శ్రీలంకపై న్యూజిలాండ్ విజయం

శ్రీలంకతో జరుగుతున్న మూడు టీ20ల సిరీస్‌లో న్యూజిలాండ్ 2-0తో సిరీస్ ను కైవసం చేసుకుంది. సోమవారం జరిగిన రెండో టీ20 మ్యాచ్ లో శ్రీలకంపై న్యూజిలాండ్ 45 పరుగుల తేడాతో విజయం సాధించింది. బే ఓవల్ లో టాస్ గెలిచిన శ్రీలంక బౌలింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్ దిగిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 186 పరుగులు చేసింది. కివీస్ బ్యాటర్లలో మార్క్ చాప్‌మన్ 29 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్ లతో 42 పరుగులు చేశాడు. ఓపెనర్ రాబిన్ సన్ 34 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్ లతో 41 పరుగులు చేశాడు. చివరల్లో వికెట్ కీపర్ మిచెల్ హె ధాటిగా ఆడాడు. 19 బంతుల్లో 41 పరుగులు చేసిన నాటౌట్ గా నిలిచాడు. 4 ఫోర్లు 2 సిక్స్ లో కొట్టాడు. ఫిలిప్స్ 23 పరుగులు చేయగా.. మిచెల్ 18 పరుగులు చేశాడు. లంక బౌలర్లలో హసరంగ 2 వికెట్లు పడగొట్టగా.. తుషర, పతిరన ఒక్కో వికెట్ తీశారు. 187 పరుగులు విజయలక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక 19.1 ఓవర్లలో 141 పరుగులకు ఆలౌట్ అయింది. మొదటగా లంక బ్యాటర్లు ధాటిగా ఆడారు. ఆ తర్వాత క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోవడంతో ఓటమి పాలయ్యారు. కుశాల్ పెరారే 35 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్ లతో 48 పరుగులు చేశాడు. నిస్సాంక 28 బంతుల్లో 3 ఫోర్లు 2 సిక్స్ లతో 37 పరుగులు చేశాడు. అసలంక 27 పరుగులు చేయగా.. మిగతా వారంతా తక్కువ పరుగులకే ఔట్ అయ్యారు. కివీస్ బౌలర్లలో జాకాబ్ డుఫ్ఫీ 4 వికెట్లు తీయగా.. మ్యాట్ హెన్రీ, మిచెల్ సాంట్నర్ రెండేసి వికెట్లు పడగొట్టారు. బ్రాస్ వెల్, ఫ్లాక్స్ ఒక్కో వికెట్ తీశారు. మూడో టీ20 జనవరి 2న జరగనుంది. మొదటి టీ20లో కూడా శ్రీలంక ఓడిపోయింది. మొదటి బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 8 వికెట్లకు 172 పరుగులు చేసింది. డారిల్ మిచెల్ 62, బ్రాస్ వెల్ 59 పరుగులు చేశారు. శ్రీలంక 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 164 పరుగులే చేసింది. నిస్సాంక 90 పరుగులు చేశాడు. అయినా జట్టును గెలిపించలేకపోయాడు.

# ఇట్స్ ఏ బ్లాక్‌బస్టర్ పొంగల్..

## ప్రచారంలో దూసుకుపోతున్న సంక్రాంతికి వస్తున్నాం



వెంకటేశ్ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాపై అంచనాలు పెరిగిపోతున్నాయి. ఇప్పటికే విడుదలైన రెండు పాటలూ జనబాహుళ్యంలో బాగా వినిపిస్తున్నాయి. వందశాతం సక్సెస్‌రేట్ ఉన్న దర్శకుడు అనిల్ రావిపూడి నుంచి మరో బ్లాక్‌బస్టర్ పక్కా అని సినీ అభిమానులు ఫిక్స్ అయిపోయారు. ప్రచారంలో కూడా సినిమా దూసుకుపోతున్నది. సోమవారం గాయని రోహిణి సోరబ్, భీమ్స్ సిసిరోలియోలతో కలిసి హీరో వెంకటేశ్ స్వయంగా ఆలపించిన పండుగ ప్రత్యేక గీతాన్ని మేకర్స్ విడుదల చేశారు. 'గొబ్బియల్లో గొబ్బియల్లో.. పండగొచ్చే గొబ్బియల్లో.. ఎవ్రీబడీ గొబ్బియల్లో.. సింగ్ దిజ్ మెలొడీ గొబ్బియల్లో.. పెద్ద పండగండి గొబ్బియల్లో.. లెట్స్ గెట్ ట్రెండీ గొబ్బియల్లో.. కమాన్.. బేసికల్లీ.. టెక్నికల్లీ.. లాజికల్లీ.. ప్రాక్టికల్లీ.. అండ్ ఫైనల్లీ.. ఇట్స్ ఏ యాటిట్యూడ్ పొంగలూ.. ఇట్స్ ఏ బ్లాక్‌బస్టర్ పొంగలూ..' అంటూ ట్రెండీగా రామజోగయ్యశాస్త్రి రాసిన ఈ పాటను భీమ్స్ సిసిరోలియో స్వరపరిచారు. వెంకటేశ్, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరిలపై సంక్రాంతి సంబరాల నేపథ్యంలో తెరకెక్కించిన ఈ పాట సినిమాకు హైలైట్‌గా నిలుస్తుందని మేకర్స్ చెబుతున్నారు. ఉపేంద్ర లిమాయే, సాయికుమార్, నరేష్, వీటీ గణేష్, మురళీధర్‌గౌడ్ తదితరులు ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: సమీర్‌రెడ్డి, నిర్మాత: శిరీష్, సమర్పణ: దిల్‌రాజు, నిర్మాణం: శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్.

# ఆ ట్రెండ్‌ను అంగీకరించాల్సిందే!



సీనియర్ హీరోలు తమ చిత్రాల్లో యువ నాయికలతో జోడీ కట్టడం, తెరపై వారితో రొమాన్స్ పండించడం భారతీయ చిత్రసీమలో సాధారణమే. అయితే ఈ ధోరణి పట్ల అసంతృప్తి వ్యక్తం చేసేవాళ్లు చాలా మంది కనిపిస్తారు. అరవై, డబ్బు ఏళ్లు దాటిన హీరోలు కూడా అప్పుడే ఇండస్ట్రీలోకి వచ్చిన యువ కథానాయికలతో ఆడిపాడటం ఏంటనే విమర్శలు కూడా వస్తుంటాయి. తాజాగా వీటిపై మలయాళ అగ్ర హీరో మోహన్‌లాల్ స్పందించారు. చక్కటి ఆరోగ్యం, తెరపై ఫిట్‌గా కనిపిస్తామనే ఆత్మవిశ్వాసం ఉంటే కథానాయకులకు వయసు ఏమాత్రం సమస్య కాబోదని చెప్పారు. స్టార్‌డమ్ సంపాదించుకున్న హీరోలు ఇండస్ట్రీలో చాలా కాలం రాణిస్తారు కాబట్టి ఈ విషయం గురించి ఆలోచించొద్దన్నారు. ఆయన మాట్లాడుతూ 'ఈ ట్రెండ్ ఇండస్ట్రీలో ఎన్నో ఏళ్ల నుంచి ఉంది. ఆరోగ్యం సహకరిస్తే వందేళ్ల వరకైనా నటించొచ్చు. నటీనటులకు పాత్రల ఎంపిక చాలా ప్రధానం. క్యారెక్టర్‌లో కంఫర్టబుల్‌గా ఫీల్ అవడం ముఖ్యమైన అంశం. వీటి ఆధారంగానే తమ పక్కన నటించే వారి గురించి నిర్ణయం తీసుకోవాలి. ప్రేక్షకుల ఆదరణ ఉంటే ఇలాంటి విషయాల గురించి పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు' అని చెప్పారు. ఇటీవలే ఆయన పాన్ ఇండియా ఫాంటసీ చిత్రం 'బరోజ్' ప్రేక్షకుల ముందుకొచ్చింది.

# మెగాస్టార్ సినిమాపై చిరు సందేహం



సంక్రాంతి రేసు నుంచి మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర సినిమా తప్పుకున్న తర్వాత, ఈ ప్రాజెక్ట్‌పై మరింత ఆసక్తి పెరిగింది. కానీ అభిమానుల్ని ఒక్క విషయమే కాస్త నిరాశపరుస్తోంది. అదే ఈ సినిమా విడుదల తేదీ పండగ సీజన్‌లో వస్తుందని భావించిన సినిమా, ఇప్పుడు ఎప్పుడొస్తుందో స్పష్టత లేదు. వాల్తేరు వీరయ్య విజయం తర్వాత చిరు తిరిగి విజయలక్ష్మి పొందాలనుకున్నారు. కానీ భోళా శంకర్ అనుకున్నంత ప్రభావం చూపలేకపోయింది. ఈ సినిమా ఫలితం మెగా ఫ్యాన్స్‌ను తీవ్ర నిరాశలోకి నెట్టింది. ఆ షాక్ నుంచి కోలుకోవడానికి అభిమానులకు సమయం పట్టింది. ఇప్పుడు వాళ్ల ఆశలన్నీ "విశ్వంభర"పైనే కేంద్రీకరించాయి. బింబిసార తో ప్రభావం చూపిన వశిష్ట, విశ్వంభరకు భారీ అంచనాలు తెచ్చారు. ఇది పూర్తిగా విజువల్ వండర్‌గా ప్రేక్షకులను అలరించాలని దర్శకుడు కృషి చేస్తున్నారు. టీజర్‌లో వచ్చిన కొన్ని నెగటివ్ కామెంట్లను పరిగణలోకి తీసుకుని, మేకర్స్ మళ్లీ రీ–వర్క్ మొదలుపెట్టారు. అందుకే సినిమా సంక్రాంతి విడుదలకు సిద్ధం కాలేదు. ప్రస్తుతం "విశ్వంభర" కొత్త విడుదల తేదీపై స్పష్టత రాలేదు. టాలీవుడ్ వర్గాల సమాచారం ప్రకారం, మే 9న ఈ సినిమా విడుదల కావచ్చని ప్రచారం జరుగుతోంది. కానీ, ఏప్రిల్ 10 లేదా 18న ప్లాన్ చేసిన సినిమాల్లో ఏదైనా వాయిదా పడితే, చిరు ఆ తేదీని తనకు సెట్ చేసుకునే అవకాశాలు ఉన్నాయట. ప్రభాస్ "రాజా సాబ్" ఏప్రిల్ 10న వస్తుండగా, తేజ సజ్జా మిరాయ్ ఏప్రిల్ 18న రిలీజ్ కావాలని ప్లాన్ చేశారు. ఈ సినిమాల్లో ఏదైనా వాయిదా పడితే, "విశ్వంభర" ఆ ఖాళీని భర్తీ చేస్తుందనే వార్తలు వినిపిస్తున్నాయి. చిరంజీవి కెరీర్‌లో ఈ సినిమా ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. విశ్వంభర టీజర్‌కు నెగిటివ్ కామెంట్స్ వచ్చినా, దర్శకుడు దాన్ని పక్కాగా సరిచేసి, విజువల్ ఎఫెక్ట్స్‌తో ఆడియన్స్‌ను ఆశ్చర్యపరచాలని చూస్తున్నారు. సంక్రాంతి రేసు నుంచి తప్పుకున్న "విశ్వంభర" ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి. చిరంజీవి ఈ చిత్రంతో మళ్లీ తన మ్యాజిక్ రిపీట్ చేస్తారనే నమ్మకంతో అభిమానులు ఎదురుచూస్తున్నారు.



# సినిమా



# 2025 లక్కీ ఇయర్



వచ్చే ఏడాది ఆడియన్స్‌కి డబుల్ ట్రీట్ ఇవ్వనున్నది అందాలభామ నిధి అగర్వాల్. ఒకే ఏడాది ఇద్దరు సూపర్‌స్టార్లతో రెండు పానిండియా సినిమాల్లో ఆమె మెరవనున్నది. అందులో ఓ సినిమా పవన్‌కల్యాణ్ 'హరిహర వీరమల్లు' కాగా, రెండో సినిమా ప్రభాస్ 'రాజా సాబ్'. ఈ సందర్భంగా ఆమె ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. 'పవన్ సార్‌తో 'హరిహర వీరమల్లు'లో నటించడం చాలా ఆనందంగా ఉంది. అసలు ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవడం గర్వకారణం కూడా. ఇక 'రాజా సాబ్'లో ప్రభాస్ సార్‌తో కలిసి నటించడం మరిపోలేని అనుభూతి. సినిమాకోసం టీమ్ మొత్తం డెడికేటెడ్‌గా పనిచేస్తున్నారు. ఈ రెండు పాన్‌ఇండియా సినిమాలూ 2025లోనే విడుదల కానున్నాయి. అందుకే 2025 నా లక్కీ ఇయర్. వీటితో పాటు వచ్చే ఏడాది తెలుగు, తమిళంలో మరికొన్ని సర్‌ప్రైజింగ్ మూవీస్‌లో నటిస్తున్నాను. వాటి గురించి త్వరలో తెలియజేస్తా.' అన్నారు నిధి అగర్వాల్.

# పవన్ కళ్యాణ్ స్పందన పై కస్తూరి రియాక్షన్



సంధ్య థియేటర్ లో జరిగిన తొక్కిసలాట ఘటనలో మహిళ మరణం, అల్లు అర్జున్ పై కేసు, అతని అరెస్టు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రకటన వంటి అంశాలపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. ప్రముఖ నటి కస్తూరి.. పవన్ కళ్యాణ్ స్పందనపై తన అభిప్రాయాన్ని ట్విట్టర్ ద్వారా వ్యక్తం చేశారు. "పెద్దరికం అంటే పవన్. ఎంతో కచ్చితత్వంతో, పరిణతితో కూడిన స్పందన చేసారు. ఎక్కడా పక్షపాతం లేదు, ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు" అని పేర్కొన్నారు. సంధ్య థియేటర్ విషాద ఘటనను పక్కన పెట్టి, 2025కు గ్రాండ్ గా వెల్ కం చెపుదాం అని పేర్కొంది. **పవన్ కళ్యాణ్ ఏమన్నాడు అనేది చూస్తే..:** బన్నీ విషయంలో తెర ముందు, వెనుక ఏం జరిగిందో నాకు తెలియదు. ఇలాంటి ఘటనల్లో పోలీసులను తప్పుపట్టను. చట్టం అందరికీ సమానమే. పోలీసులు తప్పకుండా భద్రత గురించి ఆలోచిస్తారు. థియేటర్ స్టాఫ్ అల్లు అర్జున్‌కు ముందు చెప్పి ఉండాల్సింది. ఆయన కూర్చున్నాక చెప్పి తీసుకెళ్లాల్సింది. చెప్పినా ఆయనకు ఆ అరుపుల్లో సరిగా వినిపించకపోవచ్చు. అల్లు అర్జున్ తరఫున బాధిత కుటుంబం వద్దకు ముందే వెళ్లి ఉండాల్సింది. చిరంజీవి కూడా గతంలో ఫ్యాన్స్‌తో కలిసి థియేటర్‌లో సినిమాలు చూసేవారు. కానీ, ఆయన ముసుగు వేసుకుని ఒక్కరే థియేటర్‌కు వెళ్లేవారు అని చెప్పుకొచ్చారు.

# ఈ ఏడాదిలో ఇదే బెస్ట్ మూవీ.. జాన్వీ కపూర్

తమిళ అగ్ర కథానాయకుడు శివ కార్తికేయన్, నటి సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ అమరన్ . ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ కథ ఆధారంగా వచ్చిన ఈ సినిమాకు రాజ్‌కుమార్ పెరియస్వామి దర్శకత్వం వహించారు. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. శివ కార్తికేయన్ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలవడమే కాకుండా రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. తాజాగా ఈ చిత్రానికి బాలీవుడ్ స్టార్ నటి జాన్వీకపూర్ రివ్యూ ఇచ్చారు. ఈ ఏడాది 'అమరన్' బెస్ట్ మూవీ అని పేర్కొన్నారు. ఈ మేరకు ఇన్‌స్టా వేదికగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 'అమరన్' చిత్రాన్ని చూడటం కాస్త ఆలస్యమైనట్లు చెప్పుకొచ్చారు. ఈ చిత్రంలోని ప్రతీ సన్నివేశం తన హృదయాన్ని కదిలించిందని.. ఒక మంచి సినిమాతో ఈ ఏడాదిని ముగించినట్లు జాన్వీ తన స్టోరీస్‌లో రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.



EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022, RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.